# జనపదం
JANAPADHAM

హైదరాబాద్ | మంగళవారం 17 సెప్టెంబర్ 2024 | సంచిక: 1 సంపుటి: 99

తెలుగు దినపత్రిక


## ఢిల్లీ కా రాజా..?



- ఐదుగురిలో ఒకరు కొత్త ముఖ్యమంత్రి
- వచ్చే ఏడాది ఎన్నికలకు ముందు బిగ్ ప్లాన్
- ఆప్ మాస్టర్ గేమ్ తో తీవ్ర ఉత్కంఠ..
- ఫిబ్రవరి.. లేదా నవంబర్ లో ఎన్నికలు..?
- ముందస్తుగా ప్రతిపక్షాలకు కేజ్రీ సవాల్..
- గెలిచిన తర్వాతే బాధ్యతలు నిర్వర్తిస్తానని ప్రతిన..

3



# లడ్డూ కావాలా.. లంబోదరా..!

## వేలంలో పాడు., గెలుచుని వెళ్లు..

- వినాయక మంటపాల లడ్డూలకు యమక్రేజీ..
- భక్తి ముసుగులో వేలం వెర్రి పాటలు..
- స్టేటస్ సింబల్ గా బలిసినోరి యేషాలు..
- ఖైరతాబాద్ గణనాథుడికి భారీగా విరాళం..
- రూ.29 లక్షలకు 'మైహోం' లడ్డూ..

'లడ్డూ కావాలా.. గణపయ్యా.. అయితే వేలంలో పాట పాడుకో.., డబ్బులు చెల్లించి తీసుకుపో. అంతేగానీ నీ చేతిలో పెట్టాం కదా., అని తేరగా ఇస్తారనుకున్నావా ఏంటి..? అమ్మో.. ఎంత ఆశ. మా ఆయన లడ్డూ తెచ్చాడని నా భార్య, మా నాన్న లడ్డూ గెలుచుకున్నాడని పిల్లలు., మా అల్లుడు కైవసం చేసుకున్నాడని అత్తింటి వారు., ఇలా బలగమంతా మా బలిసిన ఏషాలను ముచ్చటించుకుంటూ ఉంటుందయ్యా.. లంబోదరా.. అబ్బో.. ఆ కిక్కే వేరులే. నీ చేతిలో లడ్డూను గెలుచుకోవడం మా స్టేటస్, ఆస్తులు, హోదాలుగానే భావిస్తాం. దానికోసం నవరాత్రులు మాకో అవకాశంగా వాడుకున్నాం అంతే.., తప్ప, ఇంకోటి లేదులేవయ్యా. అందుకే ఆ లడ్డూను దక్కించుకోవడానికి పోటీపడి మరీ పాటలు పాడి మా ఆధిపత్యాన్ని చూపుకున్నాం తెలిసిందా..? దానిని వెర్రి అనుకుంటావో, మరేమనుకుంటావో నీ ఇష్టం. మాకు మాత్రం స్థాయి చూపుకునే అవకాశమనే ఫీల్ అవుతాం. అయినా ఆది దేవుడవు.., ఆ మాత్రం తెలియదని కాదుగానీ, నీ బిడ్డలు ఎనుకటి లెక్క అమాయకంగా ఉన్నారని నమ్మి ఇబ్బంది పడకని చెబుతున్నా అంతే..'

..... లక్షల్లో పాడి లడ్డూ గెలుచుకున్న మనిషి మనోగతం..

జనపదం, బ్యూరో

ఏం గణపయ్యా.. ఎలా ఉంది భూలోకం. ఓ నవరాత్రులు అనగానే అప్పుడెప్పుడో ఎనుకట ఉన్నట్టు అనుకున్నావా..? కాస్త మారయ్యా. నీ రూపురేఖలు మార్చిన మనిషికి పూజా విధానాలు మార్చడం రాదా.? డబ్బు సంపాదన ఎక్కువైన వాడికి నిన్ను డబ్బు చుట్టూ తిప్పడం రాదా..? ఇది సెల్ ఫోన్ యుగమయ్యా.. నువ్వింకా ట్రంక్ పెట్టె కాలంలోనే ఉంటానంటే ఎట్లాగయ్యా.! నీచుట్టే మా ఆర్థిక దర్పాలు., నీ మండపం చుట్టే మా హోదా ప్రదర్శనలు. నిజంగా నువ్వుకుండా ఇలా ఉంటుందని అనుకోలేదు కదయ్యా. కరెన్సీ కళకళలు ..(తరువాయి 4లో)



## పకడ్బందీగా ఉండండి..

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సమీక్ష..

3

## నగరం కాషాయమయం..

- గణేశ్ శోభాయాత్ర.. నిమజ్జనానికి సర్వం సిద్ధం
- హుస్సేన్ సాగర్ చుట్టూ 131 క్రేన్ లు
- 25వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు
- గణేశ్ నిమజ్జనం సందర్భంగా నేడు, రేపు ట్రాఫిక్ మళ్లింపు, వాహనాల రూట్ ఛేంజ్

3

## 'భారీ' విరాళాలు..



- ఖైరతాబాద్ గణపతికి కోటికిపైగా ఆదాయం..
- సీసీ కెమెరాల పర్యవే క్షణలో హుండీ లెక్కింపు..

2



# విగ్రహాం.. వివాదం..

## బీఆర్ఎస్, కాంగ్రెస్ ల మధ్య మళ్లీ లొల్లి..

### రాజకీయాలను వేడెక్కించిన రాజీవ్ విగ్రహావిష్కరణ

### టచ్ చేస్తే తడాఖా చూపిస్తామని హస్తం హెచ్చరిక..

### తెలంగాణ తల్లి విగ్రహాల పాలభిషేకాలకు గులాబీ పిలుపు..

### గతంలో అదే స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహం మార్చిన కాంగ్రెస్.. పోరుబాటుకు గులాబీ దళం

### ఇటీవల వరుసగా సర్కారుపై ఎదురుదాడికి ప్లాన్

**రాజుకున్న కుంపటి మరింత రగులుకుంటున్నది. ఎక్కడెక్కడో జరుగుతున్న పంచాయితీ రాజధాని నడిబొడ్డుకు చేరింది. సచివాలయం సాక్షిగా అధికార, విపక్షాలు సమర శంఖం పూరిస్తున్నాయి. పార్టీ పెద్దల మెప్పునకు హస్తం., యావత్ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష కోసం గులాబీ మధ్య రణం ముదురుతున్నది. తెలంగాణ తల్లి విగ్రహం ఉంచాల్సిన చోట రాజీవుడిది ఏర్పాటు చేయడంతో కారు నేతలు విమర్శలకు దిగడం., కౌంటర్ గా ప్రభుత్వ పెద్దలు నోటికొచ్చినట్టు వదిలేయడంతో విగ్రహం చుట్టూ రాజకీయం పెనవేసుకుంటున్నది. నిగ్రహం కోల్పోతున్న నేతలు సవాళ్లు.., ప్రతిసవాళ్లు విసురుకుంటూ లొల్లిని గల్లీ వరకు తీసుకెళ్తున్నారు. పట్టువిడవకుండా ఎవరికి వారుగా ముందుకు సాగుతున్నారు. అధికార దర్పానికి వ్యతిరేకంగా తల్లి విగ్రహాలను పాలతో కడగాలని ప్రతిపక్షం పిలువునివ్వగా, అన్నీ రాజకీయ స్టాంట్లు అంటూ వాళ్లు కొట్టిపారేస్తున్నారు. నిన్నటి వరకు ఫిరాయింపుల జగడంతో ఆగమాగమైన రాష్ట్ర పరిస్థితి తాజాగా విగ్రహ వివాదంతో మరెన్ని మలుపులు తిరుగుతుందో..?**

జనపదం, బ్యూరో

పరస్పరం సవాళ్లు.... ప్రతి సవాళ్లు విసురుకుంటూ రాజకీయాలు హీటెక్కిస్తున్న అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీల మధ్య తాజాగా విగ్రహ వివాదం మొదలైంది. ఇది ఇప్పుడు ఆ రెండు పార్టీల మధ్య మరింత అగ్గిని రాజేస్తోంది. ఈ పరిణామాన్ని తమకు అనుకూలంగా మలుచుకుని తెలంగాణ సెంటిమెంట్ ను మళ్లీ ఆయుధంగా మలుచుకోవాలని బీఆర్ఎస్ యత్నిస్తుండగా తెలంగాణ ముసుగులో గులాబీ నేతలు చేస్తున్న రాజకీయ దూకుడుకు కళ్లెం వేసే విధంగా అధికార కాంగ్రెస్ వ్యూహాలకు పదనుపెడుతోంది. దీంతో ......(తరువాయి 2లో)

### తర్మడే..

- గులాబీ దండును పొలిమేరలు దాటిచ్చుడే..
- కాలకేయ ముఠా రాష్ట్రాన్ని మింగేందుకు వస్తోంది..
- చిల్లరగాళ్లను ప్రభుత్వంపై ఉసిగొల్పుతున్నది
- కల్వకుంట్ల ఫామ్ హౌస్ లలో జిల్లెళ్ళు మొల్పిస్తా..
- అంత వరకు నిద్రపోం
- డిసెంబర్ 9లోగా సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు
- రాజీవ్ గాంధీ విగ్రహా ఆవిష్కరణలో సీఎం రేవంత్ రెడ్డి

2


గులాబీ మిడుతల దండును పొలిమేరలు దాటి తర్మడే. కాలకేయ ముఠా మిడుతల దండుగా ఊళ్ల మీదకు రాబోతున్నది. కొందరు చిల్లరగాళ్లను ఉసిగొల్పి పంపబోతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, ఎవరొచ్చినా తరిమేయాల్సిందే. ప్రజలిచ్చి అవకాశాన్ని వినియోగించుకుని ముందుకెళ్తుంటే చూసి ఓర్వ లేక కాళ్లల్లో కట్టె పెట్టుడే పనిగా బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. ఎవ్వరినీ లెక్కచేయం., దేనికి భయపడం. చేయాల్సింది చేసుకుంటూ పోవుడే.

### తర్లుడే..

- అస్తిత్వంతో పెట్టుకుంటే రాజకీయా సమాధే..
- తెలంగాణ తల్లికి ఇంతటి అగౌరవమా..?
- యావత్ రాష్ట్ర ప్రజలకు అవమానమైన పనిది..
- అధికారంలోకి రాగానే గాంధీ భవన్ కు రాజీవ్ విగ్రహం..
- మాజీ మంత్రి కేటీఆర్
- రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ స్థలంపై అభ్యంతరాలు..
- రేవంత్ సర్కార్ కు సూటి ప్రశ్నలు..

2

తెలంగాణ అస్తిత్వంతో పెట్టుకున్న వారంతా రాజకీయంగా సమాధి అయిన వారే తప్ప బతికి బట్ట కట్టింది లేదు. హస్తినాలో ఉన్న పెద్దల మెప్పు కోసం తెలివి తక్కువ పనులకు పూనుకుంటే తెలంగాణ సమాజం క్షమించదు. రేవంత్ రెడ్డి అక్కడున్న వారి కరుణా కటాక్షాల కోసం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తెలంగాణ తల్లికి అవమానకంగా ఉండేలా ఏర్పాటు చేయడం దిగజారుడు తనమే. అధికారంలోకి రాగానే రాజీవ్ విగ్రహాన్ని సకల మర్యాదల నడుమ గాంధీ భవన్ కు పంపించడం పక్కా.



## ట్రంప్ పై అటాక్..

- అమెరికా మాజీ అధ్యక్షుడిపై మరో మారు హత్యాయత్నం..
- గోల్ఫ్ కోర్టులో దాడికి యత్నించిన 58 ఏళ్ల రౌత్..
- నిందితుడి నుంచి ఏకే 47 స్వాధీనం..
- గతంలోనే ట్రంప్ పై అక్కసు వెళ్లగక్కిన వైనం..

4



## వందే టు నమో...

- రైల్ల పేరు మార్పు..
- 'నమో భారత్ ర్యాపిడ్ రైలు'గా నామకరణం..
- తొలి రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ
- అహ్మదాబాద్ - భుజ్ మధ్య మెట్రో ట్రైయిన్ పరుగులు..

2



## సూపర్ ఆఫర్..

- నాలుకకు నజరానా..
- రాహుల్ నాలుక కోసిన వారికి శివసేన ఎమ్మెల్యే భారీ అవకాశం..
- రూ.11 లక్షలు ఇస్తానని ప్రకటించిన సంజయ్ గైక్వాడ్

4



## పవర్ పాలసీకి పచ్చజెండా..

- తెలంగాణలో సమగ్ర గ్రీన్ పవర్ ఎనర్జీ పాలసీ
- 2035 నాటికి 40వేల మెగావాట్స్ ఉత్పత్తి లక్ష్యం
- బలమైన గాలులు వీచే ఎనిమిది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి
- సోలార్ పెట్టుబడులకు ముందుకు రండి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ప్రపంచ 4వ గ్రీన్ పవర్ పెట్టుబడిదారుల సమ్మేళనంలో ప్రసంగం..

2



## చిగురించనున్న ఆశలు..

- అక్టోబర్ లో కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ
- పనిలో పనిగా హెల్త్ కార్డులూ...
- కేబినెట్ సబ్ కమిటీ భేటీలో చైర్మన్ ఉత్తమ్
- అర్హతను ఖరారు చేసేందుకు త్వరలోనే మరో భేటీ
- రేషన్ కార్డుల అర్హతపై పార్టీలకు లేఖలు రాశాం
- ప్రజాప్రతినిధులు ఇచ్చిన సూచనలు పరిగణలోకి తీసుకున్నాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

2




## భయమెందుకు..?

- విమోచనం జరపండి తప్పకుండా వస్తా..
- చేతకాకపోతే 'విమోచనోత్సవాలకు సీఎం రావాలి
- పటేల్ మాకు ముమ్మాటికీ హీరోనే.,
- బీజేపీ అధికారంలోకి వస్తే సర్దార్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం
- గ్యారంటీలపై డైవర్ట్ చేసేందుకు విగ్రహం ఏర్పాటు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- మోదీ బర్త్ డే కు సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు..

3

# చిగురించనున్న ఆశలు..

- అక్టోబర్‌లో కొత్త రేషన్ కార్డులు
- పనిలో పనిగా హెల్త్ కార్డులూ...
- కేబినెట్ సబ్ కమిటీ భేటీలో చైర్మన్ ఉత్తమ్
- అర్హతను ఖరారు చేసేందుకు త్వరలోనే మరో భేటీ
- రేషన్ కార్డుల అర్హతపై పార్టీలకు లేఖలు రాశాం
- ప్రజాప్రతినిధులు ఇచ్చిన సూచనలు పరిగణలోకి తీసుకున్నాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**జనపదం, హైదరాబాద్:** గడిచిన పదేళ్ల నుంచి కొత్త రేషన్ కార్డుల కోసం నిరీక్షిస్తోన్న వారికి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. వచ్చే నెలలో ఆ కార్డుల దరఖాస్తు ప్రక్రియను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. రేషన్ కార్డుల జారీకి సంబంధించి తుది ప్రక్రియ, మార్గదర్శకాల ఖరారు ఈ నెలా ఖరులోగా పూర్తి చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కొత్త రేషన్ కార్డులు, హెల్త్ కార్డుల జారీపై సోమవారం హైదరాబాద్ లోని జలసౌధాలో జరిగిన మంత్రివర్గ ఉపసంఘం 4వ భేటీలో కేబినెట్ సబ్ కమిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డు, హెల్త్ కార్డులు విడివిడిగా అందజేస్తామన్నారు. ప్రస్తుతం 89.96 లక్షల రేషన్ కార్డులు ఉండగా, 2,81,70,000 మంది లబ్ధిదారులు ఉన్నారని చెప్పారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ నేపథ్యంలో కొత్త రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు జారీపై విధి విధానాలు, ప్రస్తుతం ఉన్న పరిస్థితులు, నిబంధనలు, ఏ విధంగా సాఫీగా ముందుకు వెళ్లాలన్న అంశాలపై చర్చించినట్లు ఉత్తమ్ తెలిపారు.

### పారదర్శకంగా..

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఎలా ఉండాలన్న అంశంపై రాజకీయ పార్టీలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఇప్పటికే లేఖలు రాశామని చెప్పారు. త్వరలోనే మరోసాటి భేటీ అయి తెల్ల రేషన్ కార్డులకు ఎవరు అర్హులు అనే విషయంపై ఏకాభిప్రాయానికి వస్తామన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పారదర్శకంగా రేషన్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు. ఇప్పటి వరకు 16 మంది ప్రజాప్రనిధులు తమ విలువైన సూచనలు, సలహాలు ఇచ్చారన్న పొంగులేటి ఆ సహేతుకమైన సూచన లు, సలహాలపై కూడా భేటీలో చర్చించామని చెప్పారు. ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ ఇచ్చే సూచనల విషయంలో తాము ఎలాంటి భేషజాలకు పోకుండా పరిగణలోకి తీసుకుంటామని స్పష్టం చేశారు. రేషన్ కార్డు, హెల్త్ కార్డు రెండూ కూడా స్మార్ట్ కార్డులు జారీ చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని పొంగులేటి పేర్కొన్నారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల సంఖ్య, కొత్త రేషన్ కార్డులు, హెల్త్ కార్డుల పంపిణీ, ఇతర మార్గదర్శకాలపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్, సంయుక్త సంచాలకులు ప్రియాంక ఆల, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పవర్ పాలసీకి పచ్చజెండా..

- తెలంగాణలో సమగ్ర గ్రీన్ పవర్ ఎనర్జీ పాలసీ
- 2035 నాటికి 40వేల మెగావాట్స్ ఉత్పత్తి లక్ష్యం
- బలమైన గాలులు వీచే ఎనిమిది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి
- సోలార్ పెట్టుబడులకు ముందుకురండి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ప్రపంచ 4వ గ్రీన్ పవర్ పెట్టుబడిదారుల సమ్మేళనంలో ప్రసంగం..



**జనపదం, అహ్మదాబాద్:** తెలంగాణలో స్థిరమైన, విశ్వసనీయమైన గ్రీన్ పవర్ ప్రాజెక్టులను ప్రోత్సహించడానికి సమగ్ర గ్రీన్ పవర్ ఎనర్జీ పాలసీని అభివృద్ధి చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ మేరకు 2035 నాటికి రాష్ట్రంలో 40 వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ను ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు వివరించారు. సోమవారం గుజరాత్ రాష్ట్రం గాంధీ నగర్ లోని మహాత్మా మందిర్ కన్వెన్షన్ అండ్ ఎగ్జిబిషన్ సెంటర్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ప్రారంభమైన ప్రపంచ 4వ గ్రీన్ పవర్ పెట్టుబడిదారుల సమ్మేళనం, ఎగ్జిబిషన్ సభలో పాల్గొన్న భట్టి విక్రమార్క రాష్ట్రంలో చేపట్టిన గ్రీన్ పవర్ మిషన్ లక్ష్యం సాధించడానికి వివిధ రంగాల్లోని పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు తమతో చేతులు కలపాలని ఆహ్వానించారు. రాష్ట్రంలో గ్రీన్ పవర్ ఉత్పత్తికి ఉన్న మార్గాలు, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వివరించిన ఆయన వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి ప్రపంచంలో ఆర్థిక, సామాజిక శ్రేయస్సుకు రెన్యూవబుల్ ఎనర్జీ పునాది లాంటిదని చెప్పారు. భారతదేశం 500 గిగా వాట్ల గ్రీన్ పవర్ ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అయితే భారతదేశంలో బలంగా గాలులు వీచే మొదటి ఎనిమిది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా ఉందన్న భట్టి.. తెలంగాణ 150 మీటర్ల వద్ద సుమారుగా 54 గిగావాట్ల గాలి సామర్థ్యం కలిగి ఉందన్నారు. మూడొందల రోజులకు పైగా ఉండే సూర్యరశ్మితో సుమారుగా 26.4 గిగావాట్ల సామర్థ్యం అంచనా వేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో శ్రీశైలం, నాగార్జునసాగర్లలో పంప్ ఆపరేషన్లతో రాష్ట్రంలో రెండు ప్రధాన హైడ్రో ప్రాజెక్టులు ఉన్నాయని, ఇక్కడ పంపుడ్ స్టోరేజీ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపట్టడానికి ఇంకా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. వీటితోపాటు రిజర్వాయర్లు, పాడుబడిన గనులు మొదలైన వాటిని ఉపయోగించి, నది వెలుపల పంపుడ్ స్టోరేజీ ప్రాజెక్టులను చేపట్టడానికి మరింత అవకాశం ఉందని వివరించారు. ఇతర గ్రీన్ పవర్ సంభావ్యతలో హైడ్రోజన్, జియో థర్మల్ ( సుమారు 1500 నుంచి 3,000 మెగావాట్లు) మినీ హైడల్ ( సుమారు 250 మెగావాట్లు) విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందన్నారు. తెలంగాణ స్థిరమైన, విశ్వసనీయమైన గ్రీన్ పవర్ ప్రాజెక్టులను ప్రోత్సహించడానికి సమగ్ర గ్రీన్ పవర్ ఎనర్జీ పాలసీని అభివృద్ధి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టిన గ్రీన్ పవర్ మిషన్ లక్ష్యం సాధించడానికి వివిధ రంగాల్లోని పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు తమతో చేతులు కలపాలని ఆహ్వానించారు. సోలార్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపే వారంతా హైదరాబాద్ కు రావాలని ఆహ్వానించారు. అలాగే రాష్ట్రంలో ఏర్పాటుకానున్న ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సిటీ, ఫోర్త్ సిటీ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ను ముందుకు తీసుకెళ్లాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందని భట్టి వివరించారు. ఇంటెలిజెన్స్ సిటీ, ఫ్యూచర్ సిటీ సుస్థిర సాంకేతికల చుట్టూ అభివృద్ధి కేంద్రీకృతమై ఉందన్న ఆయన కీలక పారిశ్రామిక కారిడార్లను అనుసంధానం చేయడానికి ప్రాంతీయ రింగ్ రోడ్డు, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ ను ముందుకు తీసుకెళ్లాలని భావిస్తున్నామన్నారు.

# వందే టు నమో...

రైళ్ల పేరు మార్పు..
'నమో భారత్ ర్యాపిడ్ రైలు'గా నామకరణం..
తొలి రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ
అహ్మదాబాద్ - భుజ్ మధ్య మెట్రో ట్రైయిన్ పరుగులు..



**జనపదం, న్యూఢిల్లీ:** మోడీ సర్కారు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు దేశంలోని ప్రధాన నగరాల మధ్య పరుగులు తీస్తున్నాయి. ఈ నేపథ్యంలో మెట్రో నగరాల మధ్య రైలు ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు కేంద్రం వందే మెట్రో రైలును అందుబాటులోకి తెచ్చిన విషయం తెలిసిందే. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన వందే మెట్రో రైలు పట్టాలపై పరుగులు పెట్టేందుకు సిద్ధమైంది. దేశంలోనే తొలి వందే మెట్రో సర్వీసును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సోమవారం ప్రారంభించారు. గుజరాత్‌లో ఈ రైలు సేవలను మోడీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ నేపథ్యంలో వందే భారత్ మెట్రో రైలు పేరు మారింది. ఇకపై ఈ రైలును 'నమో భారత్ ర్యాపిడ్ రైలు' గా పిలువనున్నారు. ఈ తొలి వందే మెట్రో సర్వీసు గుజరాత్‌లోని అహ్మదాబాద్- భుజ్ నగరాల మధ్య మోడీ ప్రారంభించారు. ఈ వందే మెట్రో పూర్తిగా అన్‌రిజర్వ్‌డ్ ఎయిర్ కండీషన్ రైలు. మొత్తం 12 కోచ్‌లు ఉండే ఈ రైలులో 1150 మంది కూర్చుని, 2058 మంది నిల్చుని ప్రయాణం చేయొచ్చని పశ్చిమ రైల్వే పీఆర్ఓ ప్రదీప్ శర్మ వెల్లడించారు. అహ్మదాబాద్- భుజ్ మధ్య నడిచే ఈ రైలు 9 స్టేషన్లలో ఆగుతుందని తెలిపారు. 360 కిలోమీటర్ల దూరాన్ని 5:45 గంటల్లోనే చేరుకుంటుందని ఆయన చెప్పారు. గరిష్ఠంగా గంటకు110 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుందని పేర్కొన్నారు. ఈ వందే భారత్ మెట్రో రైళ్లలో నాలుగేసి బోగీలు ఒక యూనిట్‌గా ఉండనున్నాయి. ఒక రైల్లో కనీసం 12 బోగీలు ఉంటాయి. అయితే, ఆయా మార్గాల్లో రద్దీ ఆధారంగా వీటిని 16 కోచ్‌లకు విస్తరించే అవకాశం ఉంటుంది. ఇక ఈ రైలు కోచ్‌లను పంజాబ్ లోని కపుర్తలాలోని ఒక రైలు కోచ్ ఫ్యాక్టరీ నిర్మించింది. మొదట్లో 50 రైళ్లను నిర్మిస్తామని, క్రమంగా వాటి సంఖ్యను 400కి పెంచుతామని రైల్వే వర్గాలు తెలిపాయి.

### వందే భారత్ ను ప్రారంభించిన మోడీ

నమో భారత్ ర్యాపిడ్ రైల్ సహా పలు వందే భారత్ రైళ్లను ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. గుజరాత్ అహ్మదాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా నాగ్‌పూర్– సికింద్రాబాద్, కొల్హాపూర్– పుణే, ఆగ్రా క్యాంట్ – వారణాసి, దుర్గ్– విశాఖపట్నం, పుణే – హుబ్బళి, విశాఖపట్నం– రాయ్‌పూర్ సహా భుజ్–అహ్మదాబాద్ మధ్య తొలి మెట్రో రైలును ప్రారంభించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తొలిసారిగా వందే భారత్ మెట్రో రైలును భారతీయ రైల్వేశాఖ ప్రవేశపెట్టింది. ప్రారంభానికి ముందు ఈ రైలుకు నమో భారత్ ర్యాపిడ్ రైలుగా నామకరణం చేశారు. భుజ్ – అహ్మదాబాద్ మధ్య 359 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 5.45 గంటల్లోనే గమ్యస్థానానికి చేరుకోనున్నది. రెండు నగరాల మధ్య టికెట్ ధర రూ.455 నిర్ణయించారు. ఈ మెట్రో రైలు గరిష్ఠంగా గంటకు 110 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తనున్నది. మార్గమధ్యలో అంజర్, గాంధీధామ్, భచౌ, సమాఖియాలీ, హల్వాడ్, ధృంగాధ్ర, విరామ్‌గామ్, చంద్లోడియా, సబర్మతి స్టేషన్లలో ఆగనున్నది. రైల్వేశాఖ ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైలును తీసుకువచ్చింది. పట్టణ స్టేషన్ల మధ్య పనిచేసే సాంప్రదాయ మెట్రోలకు భిన్నంగా.. నమో భారత్ ర్యాపిడ్ రైలు అంతర నగర గమ్యస్థానాలను కవర్ చేస్తుంది. పట్టణ కేంద్రాలను చుట్టుపక్కల ప్రాంతాలతో కలుపుతుంది. ఈ రైలులో 2,058 మంది ప్రయాణించవచ్చు. 1,150 మందికి సీటింగ్ సదుపాయం ఉంటుంది. రైలులో సీటింగ్ కోసం కుషన్డ్ సీటింగ్ అమర్చారు. కోచ్‌లన్నింట్లో ఎయిర్ కండీషన్ ఉంటుంది. చూసేందుకు వందే భారత్ తరహాలో కనిపించినా.. రెండు చివర్లలో ఆటోమేటిక్ స్లైడింగ్ డోర్లు, ఇంజిన్స్‌తో వస్తుంది. రైలులో ప్రయాణానికి ముందు మాత్రమే ప్రయాణికులు టికెట్‌ను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా.. ప్రధాని నరేంద్ర మోడీ అహ్మదాబాద్‌లో రూ.8వేలకోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. అహ్మదాబాద్ చేరుకున్న ప్రధానికి సీఎం భూపేంద్ర పటేల్, మంత్రులు ఘన స్వాగతం పలికారు.

## విగ్రహం.. వివాదం..

(మొదటిపేజీ తరువాయి) రాష్ట్ర రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. హస్తం, గులాబీ పార్టీల మధ్య నెలకొన్న ఆధిపత్య పోరు ప్రస్తుతం ప్రజల్లో తీవ్ర ఆసక్తిని రేపుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై పూర్తి స్థాయిలోపై చేయి సాధించాలని గులాబీ, ఆ పార్టీని అదే అంశంతో పాతాలానికి తొక్కాలని అధికార పార్టీ ఉవ్విళ్లూరుతున్నాయి. దీంతో రెండు పార్టీలో ఏదో ఒక వివాదం చోటుచేసుకుంటోంది. ఇప్పటికే అనేక అంశాలపై బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నేతలు పరస్పరం బహిరంగంగానే విరుచుకుపడుతున్నారు. కొన్ని సందర్భాల్లో అయితే దాడులకు సైతం పాల్పడుతున్నారు. ఇందుకు కౌశిక్ రెడ్డి, అరికెపూడి మధ్య నాలుగు రోజుల క్రితం జరిగిన ఘర్షణ ఉదాంతాన్ని ఇంకా ప్రజలు మరవకముందే తాజాగా విగ్రహ వివాదం రాజుకుంది.

### తెలంగాణ తల్లి కోసం..

సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం స్థలాన్ని కేటాయించింది. అయితే రాష్ట్రంలో ప్రభుత్వం మారి కాంగ్రెస్ అధికారాన్ని చేపట్టింది. దీంతో రేవంత్ సర్కార్ గత ప్రభుత్వం కేటాయించిన స్థలంలో మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సోమవారం ఏర్పాటు చేసింది. దీనిపై బీఆర్ఎస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ మంగళవారం నిరసనలకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా రేవంత్ సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని గర్హి స్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకాలకు పిలుపునిచ్చింది. అలాగే తమ ప్రభు త్వం వచ్చిన వెంటనే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొల గించి అదే స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తామని గులాబీ పార్టీ స్పష్టం చేసింది. దీనిపై కాంగ్రెస్ సర్కార్ భగ్గుమంది. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని దమ్ముంటే టచ్ చేసి చూడండి అంటూ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హైదరాబాద్ జిల్లా ఇన్ చార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటుగా బీఆర్ఎస్ నేతలను హెచ్చరించారు. దీంతో గులాబీ, హస్తం పార్టీల విగ్రహ రగడ ప్రస్తుతం పతాక స్థాయికి చేరుకున్నట్లుగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో భవిష్యత్తు రాజకీయ పరిణామాలు మరింత ఆసక్తిని కలిగించనున్నాయని తెలుస్తోంది. అయితే ఈ పోరులో ఎవరు పైచేయి సాధిస్తారు, ఎవరికి ఆశాభంగం కలుగుతుందన్న అంశంపై స్పష్టత రావాలంటే స్థానిక సంస్థల ఎన్నికల సమరం వరకు వేచి చూడాల్సిందే.

# తర్మడే..

- గులాబీ దండును పొలిమేరలు దాటిచ్చుడే..
- కాలకేయ ముఠా రాష్ట్రాన్ని మింగేందుకు వస్తోంది..
- చిల్లరగాళ్లను ప్రభుత్వంపై ఉసిగొల్పుతున్నది
- కల్వకుంట్ల ఫామ్ హౌస్ లలో జిల్లేళ్ళు మొల్పిస్తా..
- అంత వరకు నిద్రపోం
- డిసెంబర్ 9లోగా సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు
- రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణలో సీఎం రేవంత్ రెడ్డి



**జనపదం, హైదరాబాద్:** గులాబీ మిడతల దండును తెలంగాణ పొలిమేరలకు తరమాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాలకేయ ముఠా మిడతల దండుగా మారి తెలంగాణను మింగేసేందుకు మళ్లీ ఊళ్లమీదకు రాబోతోందని బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అందుకే కొంత మంది చిల్లరగాళ్లను ప్రజాపాలన ప్రభుత్వంపై ఉసిగొల్పుతోందని మండిపడ్డారు. ఈ ప్రమాదాన్ని గుర్తించి అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రజలకు సూచించారు. అధికారం కోల్పోయి పది నెలలు కావస్తోన్నా.. కాంగ్రెస్ అందిస్తున్న ప్రజాపాలనను చూసి ఓర్వలేక పోతోన్న కేసీఆర్.. ఆ అక్కసుతో హద్దుమీరి ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర సచివాలయం ఎదుట ఏర్పా టు చేసిన దివంగత ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సీఎం రేవంత్‌రెడ్డి సోమ వారం ఆవిష్కరించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సభలో మాట్లాడిన సీఎం.. దుర్మార్గుల్లా పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకుని.. పదవులు పంచుకున్న కల్వకుంట్ల కుటుం బం కాంగ్రెస్ పాలనను విమర్శించడం హస్యాస్పదంగా ఉందన్నారు. గడీలలో గడ్డి మొలవాల్సిందేనని ఆనాడే చాకలి ఐలమ్మ చెప్పిందన్న సీఎం.. ఐలమ్మ స్పూర్తి, రాజీవ్ విగ్రహం సాక్షిగా.. కల్వకుంట్ల కుటుంబీలకు ఫామ్ హౌస్ లలో జిల్లేళ్ళు మొలకెత్తిస్తానని హెచ్చరించారు. అప్పటి వరకు తనతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలెవరూ విశ్రమించరని స్పష్టం చేశారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించి వెయ్యి ఎకరాల్లో ఫామ్ హౌస్, ప్రగతి భవన్ కట్టుకున్న కేసీఆర్ కు తెలంగాణ తల్లి విగ్రహం పెట్టడానికి ఆ సమయం సరిపోలేదా? అని ప్రశ్నించారు. తాము రాజీవ్ విగ్రహం పెడతామని ప్రకటించిన వెంటనే కేసీఆర్ కు తెలంగాణ తల్లి విగ్రహం గుర్తొచ్చిందని ఎద్దేవా చేశారు. దేశం కోసం ప్రాణాలు ఇచ్చిన రాజీవ్ గాంధీ విగ్రహం సచివాలయం ముందు పెట్టడం సముచితమో కాదో రాష్ట్ర ప్రజలే చెప్పాలన్నారు. కొందరు సన్నాసులు రాజీవ్ గాంధీ విగ్రహం తొలగిస్తామని మాట్లాడుతున్నారనీ దానికి ఎవరు ముందుకువస్తారో తానూ చూస్తానని సవాలు విసిరారు. పదేళ్లు అధికారంలో ఉండి సోయి లేని పాలన కొనసాగించారని కేసీఆర్ కు చురకలంటించిన సీఎం..ఈ ఏడాది డిసెంబర్ 9లోగా సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసి చూపిస్తామన్నారు. రాష్ట్ర పరిపాలనకు గుండెకాయలాంటిది అయిన సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ప్రజలకు మాట ఇస్తున్నామన్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ కు ఆశ్రయం ఇచ్చిన కొండా లక్ష్మణ్ బాపూజీ చనిపోతే చివరి చూపుకు కూడా వెళ్లని దుర్మార్గుడు కేసీఆర్ అన్న సీఎం రేవంత్ రెడ్డి.. తమ పాలనలో ఏర్పాటైన ఐఐహెచ్ టీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టామన్నారు. అలాగే మహిళా యూనివర్సిటీకి ఐలమ్మ పెట్టామనీ, ఇప్పుడు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సీతక్క, కొండా సురేఖ, రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ సలహాదారులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు హాజరయ్యారు.

# బడా గణపతికి కోటికి పైనే..

- ఖైరతాబాద్ లంబోదరుడికి భారీగా కానుకలు..
- రూ. 70 లక్షలు హుండీ ఆదాయం
- రూ. 40 లక్షలు యాడ్స్ ద్వారా..
- లెక్కలోకి రాని ఆన్ లైన్ పేమెంట్స్..
- నేడు సప్తముఖ మహా శక్తి గణపతి నిమజ్జనం..
- ఉదయం 6గంటల అనంతరం ప్రారంభం..



**జనపదం, హైదరాబాద్:** ఖైరతాబాద్ మహాగణపతి తెలుగు రాష్ట్రాల్లో ఫుల్ ఫేమస్. కొన్ని దశాబ్దాలుగా ఎన్నో వింతలు, విశేషాలు, రికార్డులతో దూసుకెళ్తున్న ఖైరతాబాద్ బడా గణపతికి ఈసారి కనీవిని ఎరుగని రీతిలో హుండీ ఆదాయం వచ్చినట్లు గణేష్ ఉత్సవ కమిటీ వెల్లడించింది. ఈ సారి 70 అడుగులతో శ్రీ సప్తముఖ మహా శక్తి గణపతిగా ఖైరతాబాద్ బొజ్జ గణపయ్య కొలువుదీరాడు. మంగళవారం నిమజ్జనం చేయనున్న నేపథ్యంలో సోమ వారం హుండీ లెక్కింపు చేపట్టారు. కానుకల ద్వారా ఏకంగా రూ. 70 లక్షలు హుండీ ఆదాయం వచ్చినట్లు గణేష్ ఉత్సవ కమిటీ తాజాగా తెలిపింది. వీటితోపాటు హోర్డింగులు, ఇతర సంస్థల ప్రకటన రూపంలో మరో రూ. 40 లక్షలు సమకూరినట్లు పేర్కొన్నారు. ఇవేకాకుండా.. ఆన్‌లైన్ ద్వారా.. వినాయకుడి విగ్రహాల వద్ద ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ స్కా నర్ల ద్వారా కూడా విరాళాలు వచ్చాయని.. అయితే వాటిని ఇంకా లెక్కించాల్సి ఉందని గణే ష్ ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఇక హుండీ లెక్కింపును మొత్తం సీసీ కెమెరాల ప ర్యవేక్షణలో జరిపారు. ఖైరతాబాద్‌లో ఉత్సవాలు ప్రారంభమై దశాబ్దాలు గడుస్తున్నప్పటీ.. తొలిసారి ఈ ఏడాది హుండీ లెక్కింపు సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరగడం విశేషం.

### 6:30కి శోభాయాత్ర..

సోమవారం రాత్రి 9 గంటలకు ఖైరతాబాద్ మహా గణనాథుడికి మహా హారతి నిర్వహించారు. 11.30కు కలశం పూజ చేసి 12 గంటల లోపు గణనాథుడిని కదిలించి.. ట్రాలీపైకి ఎక్కించనున్నారు. తర్వాత ట్రాలీని పూలు, లైట్లతో సర్వాంగ సుందరంగా అలంకరించనున్నారు. మంగళవారం ఉదయం 6.30 గంటలకు గణేష్ శోభాయాత్ర ప్రారంభం కానుంది. మధ్యాహ్నం 1.30 లోపు ఖైరతాబాద్ గణేషుడి నిమజ్జన కార్యక్రమం పూర్తిచేయనున్నారు.

### బాలపూర్ రికార్డు సృష్టించేనా..?

-గతేడాది రూ.27లక్షలు పలికిన లడ్డూ..

బాలాపూర్ గణేశ్ లడ్డూ వేలంపాట 30 ఏళ్లు పూర్తి చేసుకుంది. 2023లో బాలాపూర్ లడ్డూ రికార్డు స్థాయిలో రూ.27 లక్షలు పలికింది. స్థానికేతరుడైన దాసరి దయానంద్‌రెడ్డి లడ్డూను దక్కించుకున్నారు ఈ ఏడాది రూ.30 లక్షలు పలుకుతుందని అంచనా వేస్తున్నారు. అయితే వేలంపాట ప్రక్రియలో ఉత్సవ కమిటీ ఈసారి కొత్త నిబంధనను తెచ్చింది. వేలంపాట పోటీదారులు ముందస్తుగా నగదు డిపాజిట్ చేయాలని నిర్ణయించింది. గ్రామస్తుల నుంచి లడ్డూ వేలంపాటుకు తీవ్రమైన పోటీ ఉన్నందున ఈ నిబంధన తీసుకొచ్చినట్లు వెల్లడించారు.

# టచ్‌చేస్తే తడాఖా చూపిస్తాం

- రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



**జనపదం, సిటీ బ్యూరో:** సచివాలయం ఎదుట ఏర్పాటు చేసిన దివంగత ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని టచ్ చేయాలని చూస్తే తడాఖా చూపిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బీఆర్ఎస్ నేతలను హెచ్చరించారు. ఆ విగ్రహాన్ని కూలుస్తామంటే, కాంగ్రెస్ ఏమైనా బలహీన పార్టీ? అని అనుకుంటున్నారా? అంటూ ప్రశ్నించారు. సెక్రటేరియట్ ఎదురుగా ఏ ర్పాటు చేసిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం పనులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి సోమవారం ఉదయం మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుపై అనవసర రాజకీయాలకు తెరలేపొద్దని, విగ్రహం ఏర్పాటుపై మాట్లాడుతున్న వారికి రాజీవ్‌గాంధీ చరిత్ర తెలిసేలా పుస్తకాన్ని పంపిస్తామని చెప్పారు. ప్రతిపక్ష నేతలు సెక్రటేరియట్ నిర్మించే సమయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. తమకు ఎవరి పట్ల వివక్ష లేదన్న ఆయన అమరవీరులకు, తెలంగాణ ఉద్యమకారులందరికీ సముచిత గౌరవం ఇస్తామన్నారు. తమకు తెలంగాణ తల్లిపై అభిమానం ఉంది కాబట్టే సెక్రటేరియట్ లోపల విగ్రహాన్ని ప్రారంభిస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ కు చేతనైతే తమకంటే మంచి పనులు చేయాలని సూచించారు.

# సీతారామ ప్రాజెక్ట్ కాలువలో పడి ఇద్దరూ చిన్నారులు మృతి



**జనపదం, ఖమ్మం:** ప్ర మాదవశాత్తు సీతా రామ ప్రాజెక్ట్ కాలువ లో పడి ఇద్దరూ చిన్నా రులు మృతి చెందిన విషాద ఘటన సోమ వారం ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలంలో చోటుచేసుకుంది. బుగ్గపాడు సమీపంలోని సీతారామ ప్రాజెక్టు కాలువ వద్దకు ఈతకు వెళ్లిన జితేంద్ర సాయి (4వ తరగతి), శశాంక్ (3వ తరగతి) ప్రమాదవశాత్తు కాలువలో పడి గల్లంతయ్యారు. సమా చారం అందుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాలను బయటకు తీశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. చిన్నారుల కుటుం బాలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

# తర్లుడే...

- అస్తిత్వంతో పెట్టుకుంటే రాజకీయా సమాధే..
- తెలంగాణ తల్లికి ఇంతటి అగౌరవమా..?
- యావత్ రాష్ట్ర ప్రజలకు అవమానమైన పనిది..
- అధికారంలోకి రాగానే గాంధీ భవన్ కు రాజీవ్ విగ్రహం..
- మాజీ మంత్రి కేటీఆర్
- రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ స్థలంపై అభ్యంతరాలు..
- రేవంత్ సర్కార్‌కు సూటి ప్రశ్నలు..

జనపదం, హైదరాబాద్: రాష్ట్ర సచివాలయం, తెలంగాణ అమర జ్యోతి మధ్యలో ఉండాల్సిన తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది తెలంగాణ అస్తిత్వాన్ని తాకట్టు పెట్టే సిగ్గుమాలిన చర్య అంటూ మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి చర్యకు నిరసనగా మంగళవారం రాష్ట్రంలోని అన్ని తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలభిషేకాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ తల్లిని అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చర్యను ఎక్కడికక్కడ పార్టీ శ్రేణులతో సహా తెలంగాణ వాదులంతా వ్యతిరేకిస్తూ నిరసన తెలుపాలని కోరారు. మొత్తం తెలంగాణ సమాజమంతా తెలంగాణ తల్లి విగ్రహం ఉండాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయటమేమిటని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని కేటీఆర్ తెలిపారు. వెంటనే రేవంత్ రెడ్డి తాను చేసిన తప్పును సరిదిద్దుకోవాలని సూచించారు. లేదంటే కచ్చితంగా తెలంగాణ ప్రజలు సరైన సమయంలో బుద్ధి చెప్పటం ఖాయమని హెచ్చరించారు.

### రాగానే తరలిస్తాం..

అధికారంలోకి రాగానే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని గాంధీ భవన్ కు తరలిస్తామని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టుకోవాలనుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని కానీ తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయటాన్ని వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. తెలంగాణ సచివాలయం, అమర జ్యోతి మధ్యలో తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలని కేసీఆర్ 2023 జులైలోనే స్థలాన్ని ఎంపిక చేశారని కేటీఆర్ గుర్తు చేశారు. యావత్తు తెలంగాణ సమాజం కూడా తెలంగాణ తల్లి విగ్రహాన్ని సగర్వంగా గౌరవించుకునేందుకు కేసీఆర్ ఎంపిక చేసిన స్థలానికి ఆమోదముద్ర వేసిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కుసంస్కారంతో



తెలంగాణ ఉద్యమానికి సంబంధం లేని వ్యక్తి విగ్రహాన్ని ఆ స్థలంలో ఏర్పాటు చేసిందన్నారు. కాంగ్రెస్ చర్య ప్రతి తెలంగాణ వ్యక్తి మనసును గాయపర్చేలా ఉందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ తల్లి విగ్రహం కోసం కేటాయించిన ఆ స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. సకల మర్యాదలతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని గాంధీ భవన్ కు తరలిస్తామని తేల్చి చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణ తల్లి విగ్రహం కోసం ఏర్పాటు చేసిన స్థలంలో తెలంగాణ తల్లి విగ్రహం ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు.

### ఢిల్లీ మెప్పు కోసం ఆత్మ తాకట్టు..

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి ఢిల్లీకి బానిసత్వం చేస్తారని తాము ముందునుంచే చెప్పామని కేటీఆర్ గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి సరిగ్గా ఇప్పుడు అదే పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం ఢిల్లీ బాసుల మెప్పు కోసమే తెలంగాణ ఆత్మను తాకట్టు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు, తెలంగాణ మనో భావాల కన్నా కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఢిల్లీ బాసుల మెప్పు పొందటమే ముఖ్యమైపోయిందని దుయ్యబట్టారు. రేవంత్ చర్యను యావత్తు తెలంగాణ సమాజం ఛీదరించుకుంటున్నా సిగ్గు లేకుండా తెలంగాణ తల్లిని అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

### రాజకీయ సమాధే

తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ ప్రజల ప్రయోజనాల కన్నా కూడా కాంగ్రెస్ నాయకులకు స్వప్రయోజనాలే ముఖ్యమైపోయాయన్నారు. తెలంగాణ ఉద్యమకారులమంటూ గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ నాయకులంతా ఢిల్లీకి గులామ్ లేనని తేలిపోయిందన్నారు. తెలంగాణ ప్రజలా? ఢిల్లీ బాసులా? అంటే కాంగ్రెస్ నాయకులంతా ఢిల్లీ బాసులకే జీ హుజూర్ అంటారన్న విషయం మరోసారి స్పష్టమైందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ అస్తితత్వంతో పెట్టుకున్న వాళ్లెవరు రాజకీయంగా బతికి బట్టకట్టలేదని కేటీఆర్ హెచ్చరించారు. ప్రాంతం వాడే మన అస్తిత్వాన్ని దెబ్బ తీస్తుంటే కచ్చితంగా తెలంగాణ ప్రజలు వారికి రాజకీయంగా సమాధి తవ్వటం ఖాయమని చెప్పారు.

### బీఆర్ఎస్ మాత్రమే శ్రీరామరక్ష

తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ ప్రయోజనాల విషయంలో బీఆర్ఎస్ మాత్రమే రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. ఢిల్లీ బాసుల మెప్పు కోసం కాకుండా తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ ముందు నిలబడుతుందన్నారు. కచ్చితంగా తెలంగాణకు బీఆర్ఎస్ శ్రీరామరక్షగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

# పతనావస్థలో గురుకులాలు..



- సంక్షోభ హాస్టళ్లుగా సంక్షేమ వసతిగృహాలు
- అగమ్యగోచరంగా పాఠశాలలు
- రోడ్డెక్కుతున్న విద్యార్థులు
- పేరెంట్స్ కు సన్నగిల్లుతున్న విశ్వాసం
- సమస్యలను తక్షణమే పరిష్కరించండి..
- సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు బహిరంగ లేఖ

**జనపదం, బ్యూరో :** రాష్ట్రంలో విద్యావ్యవస్థ రోజురోజుకు పతనమవుతోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో చాలా సమస్యలు పేరుకుపోయాయని, వాటిని తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. లేఖ సారాంశం ఈ విధంగా ఉంది.

**విద్యావ్యవస్థ బలోపేతానికి కేసీఆర్ చర్యలు**

దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుందన్న మాటలకు అత్యంత ప్రాధాన్యమిచ్చిన కేసీఆర్ రాష్ట్రంలో విద్యావ్యవస్థ బలోపేతానికి అనేక చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేశారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు బాగా చదివి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలనే ఆలోచనతో పెద్ద సంఖ్యలో గురుకులాలను ఏర్పాటు చేశారు. ఇందుకోసం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి ఆరోగ్యకరమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను అందించారు.

**కాంగ్రెస్ హయాంలో రోడ్లపైకి విద్యార్థులు ..**

తొమ్మిది నెలల కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ విద్యావ్యవస్థ పతనావస్థకు చేరుకున్నది. పురుగులు లేని భోజనం కోసం, పాము కాట్లు, ఎలుక కాట్లు లేని వసతి కోసం, కనీస సౌకర్యాల కల్పన కోసం తరగతి గదుల్లో ఉండాల్సిన విద్యార్థులు రోడ్లెక్కి నిరసనలు తెలియజేస్తున్నారు. ఒకవైపు టీచర్లు లేని కారణంగా బడులు మూతబడుతుంటే, మరోవైపు ప్రభుత్వ బడుల మీద విశ్వాసం సన్నగిల్లడంతో డ్రాపౌట్స్ పెరిగిపోతున్నాయి. మీ ప్రభుత్వ లెక్కలే ఈ వాస్తవాలను చెబుతున్నాయి. ఈ విద్యా సంవత్సరంలో ఒక్క విద్యార్థి లేని పాఠశాలలు 1864 ఉంటే, 30 లోపు విద్యార్థులున్న పాఠశాలలు 9,447 ఉన్నాయి. వందలోపు విద్యార్థులు మాత్రమే ఉన్న పాఠశాలలు 9,609. అంటే మీ 9 నెలల మీ పాలనలో మొత్తం 26,287 ప్రభుత్వ పాఠశాలలకు గాను దాదాపు 20వేల పాఠశాలల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది.

**అధ్వానంగా గురుకులాల పరిస్థితి**

తెలంగాణలో గురుకులాల పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారింది. కేసీఆర్ పాలనలో ఎవరెస్ట్ శిఖరమంత ఖ్యాతి గడించిన గురుకులాలు రేవంత్ రెడ్డి పాలనలో సమస్యలకు నిలయాలుగా మారాయి. గురుకులాల దుస్థితి గురించి వార్తలు నిత్యకృత్యమైనా మీ ప్రభుత్వానికి పట్టింపులేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో కృషి చేసి పటిష్టపరిచిన గురుకులాలను మీ ప్రభుత్వం 9 నెలల్లోనే ధ్వంసం చేసింది. సంక్షేమ హాస్టళ్లను, సంక్షోభ హాస్టళ్లుగా మార్చింది. పరిశుభ్రత లోపించి మురుగు, చెత్త చెదారంతో నిండి కంపు కొడుతున్నాయి. పాఠశాల నుంచి కళాశాల వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఇలా ఏ హాస్టల్ చూసినా దుర్భర పరిస్థితులే ఉన్నాయి. కుక్కకాటు, పాముకాటు, ఎలుక కాట్లు తో విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్నారు. ప్రతి రోజూ ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయి. ఈ విద్యాసంవత్సరంలో ఇప్పటి వరకు 715 మందికి పైగా విద్యార్థులు ఆస్పత్రుల పాలు కాగా, 40పైగా మంది ప్రాణాలు కోల్పోయారు. అత్యంత బాధాకరమైన విషయం ఇది. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయం. ప్రభుత్వ పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలు, హాస్టళ్లు సమస్యలకు నిలయాలు మారా యి.

**గురుకులాల్లో సమస్యలు..**
**పరిష్కారం కోసం బీఆర్ ఎస్ డిమాండ్..**

- ఈ విద్యా సంవత్సరంలోనే దాదాపు 1900 పాఠశాలలు మూతపడ్డాయి. వాటిని తిరిగి ప్రారంభించి పేద విద్యార్థులకు విద్యను చేరువచేయండి.
- పదోన్నతులు పొందిన కారణంగా ఏర్పడిన ఖాళీల్లో విద్యావాలంటీర్లను నియమించి విద్యా బోధన జరిగేలా చూడాలి.
- పాఠశాలల్లో పారిశుద్ధ్యం లోపించింది. తాగునీటి వసతి లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలి.
- సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీంను అటకెక్కించారు. వెంటనే పునర్ ప్రారంభించి, స్కూల్ డ్రాపౌట్స్ తగ్గించేలా చూడాలి.
- మార్చి నుంచి ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజన బిల్లులు వెంటనే విడుదల చేయాలి. గొడ్డుకారంతో పిల్లలు అన్నం తినే దుస్థిని మార్చండి.
- ఎనిమిది నెలలుగా పెండింగ్ లో ఉన్న సంక్షేమ హాస్టళల్లో పని చేసే అవుట్ సోర్సింగ్ టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలి.
- పది నెలలుగా పెండింగ్ లో ఉన్న వసతి గృహాల అద్దెలు చెల్లించాలి. వసతి గృహాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలి.
- ఈ ఏడాది ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు గురుకుల పాఠశాల విద్యార్థులకు రావాల్సిన రూ. 62 (కాస్మోటిక్ రూ.50, హెయిర్ కటింగ్ రూ.12) ఇప్పటి వరకు అందలేదు.
- కాలేజీ హాస్టల్ లో చదువుతున్న విద్యార్థులకు ప్రతి నెల అందాల్సిన రూ. 500 పాకెట్ మనీని వెంటనే చెల్లించాలి.
- పాఠశాల వసతి గృహాల్లో ఈ ఏడాది మార్చి, ఏప్రిల్, జూన్, జులై, ఆగస్టు నెలల డైట్ చార్జీలు పెండింగ్ లో ఉండగా, కళాశాల వసతి గృహాలకు సంబంధించి గత 7 నెలల నుంచి పెండింగ్ లో ఉన్నాయి.
- వార్డెన్లు అప్పులు తెచ్చి, బంగారాన్ని కుదువ పెట్టి విద్యార్థులకు భోజనాలు పెట్టే పరిస్థితి ఏర్పడింది. వెంటనే పెండింగ్ డైట్ చార్జీలను చెల్లించాలి. డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు మార్కెట్ రేటుగా అనుగుణంగా పెంచాలి.
- ఎస్సీ గురుకుల విద్యార్థులకు నాలుగు జతల స్కూల్ యూనిఫార్మ్స్ ఇప్పటి వరకు అందలేదు. వెంటనే అందించాలి.
- వసతి గృహాల్లోని కిటికీలకు దోమలు రాకుండా ఉండేందుకు జాలీలు ఏర్పాటు చేయాలి. చలి కాలంలో వేడి నీళ్లతో స్నానం చేసేందుకు గాను సోలార్ పలకల గీజర్లు ఏర్పాటు చేయాలి.
- వసతి గృహాల నిర్వహణకు ప్రతి నెల ఇచ్చే రూ.10 వేలను వెంటనే విడుదల చేయాలి.
- బీసీ వసతి గృహాలలో నేటి వరకు బెడ్ షీట్స్, కార్పెట్స్ సరఫరా జరుగలేదు. స్కూల్ బ్యాగ్స్, స్వెటర్సు, మంకీ క్యాప్స్, రగ్గులు, రెండు రకాల బూట్లు ఇప్పటి వరకు అందించలేదు. వెంటనే అందించాలని కోరుతున్నాం.

# త్వరలో జనాభా లెక్కింపు..

- కుల గణనపై ఇంకా తేలని నిర్ణయం
- కులం ప్రాతిపదికన చేపట్టాలని విపక్షాల డిమాండ్
- సర్కార్ తీరును తప్పుపడుతున్న నాయకులు

**జనపదం, న్యూఢిల్లీ:** దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న జనాభా లెక్కల ప్రక్రియను త్వరలో చేపట్టనున్నారు. అయితే జనాభా లెక్కల సమయంలో కుల గణన కూడా చేపట్టాలా.. వద్దా .. అన్న కోణంలో ఆలోచిస్తున్నారు. ప్రత్యేకంగా కులం కోసం ఓ కాలం ఉంచాలని భావిస్తున్నారు. 2020లో ప్రారంభం కావాల్సిన జనాభా లెక్కింపు ప్రక్రియ కొవిడ్ వైరస్ తో ఆలస్యమైంది. జనాభాను లెక్కించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. అయితే ఈ ప్రక్రియను త్వరలో చేపడుతామని, దానికి సంబంధించిన ప్రకటన కూడా చేయనున్నట్లు తెలుస్తోంది. జనాభా లెక్కల కృశ్నేర్‌లో కులం కోసం ప్రత్యేక కాలమ్ ఉంచాలన్న దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. కులం ప్రాతిపదికన లెక్కింపు చేపట్టాలని ఇటీవల విపక్షాలు బలంగా డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ పార్టీలైన జేడీయూ, లోక్ జనశక్తి పార్టీ ఆ డిమాండ్‌కు మద్దతు తెలిపాయి. 2029లో మహిళా రిజర్వేషన్ బిల్లును కూడా జనాభా లెక్కలు, కుల గణన ఆధారంగా అమలులోకి తీసుకురానున్నారు. రిజర్వ్ నియోజకవర్గాల గుర్తింపు ప్రక్రియలో కుల గణన కీలకం కానున్నది.

**సర్కార్ తీరును తప్పుపట్టిన రేణుక చౌదరి**

కుల గణనపై మోడీ సర్కార్ ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదని కాంగ్రెస్ ఎంపీ రేణుక చౌదరి ప్రశ్నించారు. కుల గణన చేపట్టాలని రాహుల్ గాంధీ దేశానికి దిక్సూచిగా నిలిచారని చెప్పారు. కుల గణన ఎందుకు చేపట్టాలనే దానిపై రాహుల్ సమగ్ర కారణాలతో వివరించారని గుర్తుచేశారు. రేణుక చౌదరి సోమవారం ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కుల గణన చేపట్టాలని దేశ ప్రజలంతా కోరుతున్నారని అన్నారు. కుల గణన నిర్వహించకుండా ప్రభుత్వాన్ని నిలువరిస్తున్న కారణాలేంటని ఆమె నిలదీశారు. కాషాయ పాలకులకు ఇష్టం ఉన్నా లేకున్నా కుల గణన జరుగుతుందని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే దేశవ్యాప్తంగా కుల గణన నిర్వహిస్తామని ఆమె స్పష్టం చేశారు. ఇక, జన గణన నిర్వహించకపోవడం మోడీ ప్రభుత్వ బలహీనతను వెల్లడిస్తోందని కర్నాటక మంత్రి, కాంగ్రెస్ నేత ప్రియాంక్ ఖర్గే అంతకుముందు పేర్కొన్నా zరు. గణాంకాలు లేకపోవడంతో మోడీ ప్రభుత్వం విధాన వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోందని దుయ్యబట్టారు. ప్రియాంక్ ఖర్గే సోమవారం బెంగళూర్ లో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఎన్డీయే అంటే నో డేటా అవైలబుల్ అని ఆయన అభివర్ణించారు. మరోవైపు రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి, బీజేపీ నేత రవనీత్ బిట్టూ చేసిన వ్యాఖ్యలను ఆయన తోసిపుచ్చారు. బీజేపీ నేతలు చిత్తశుద్ధి కోల్పోయారని విమర్శించారు. రాహుల్ గాంధీకి వేర్పాటువాదులు, ఉగ్రవాదులే వత్తాసు పలుకుతారని బిట్టూ తీవ్ర వ్యాఖ్యలు చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. తనకు తెలిసినంత వరకూ ఉగ్రవాదులు పార్లమెంట్ సభ్యులు కాలేరని అన్నారు. రాహుల్‌ను విమర్శించాలనుకునే వీరంతా తామే చెడుగా చిత్రీకరింపబడతారని వ్యాఖ్యానించారు. కాగా, అమెరికా పర్యటనలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను కేంద్ర మంత్రి రవనీత్ సింగ్ బిట్టూ తీవ్రంగా ఖండించారు.



## పకడ్బందీగా ఉండండి..

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సమీక్ష..**

**జనపదం, హైదరాబాద్:** వినాయక నిమజ్జనం ఏర్పాట్లు, పర్యవేక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడి సమీక్షించారు. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, ఇతర పోలీస్ ఉన్నతాధికారులతో ఏర్పాట్లపై చర్చించారు. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా 733 సీసీ కెమెరాలతో నిమజ్జన ప్రక్రియను పర్యవేక్షిస్తున్నట్లు సీపీ ఆనంద్ సీఎం కు వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ట్యాంక్ బండ్ తో పాటు ప్రధాన మండపాలు, చెరువుల వద్ద ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని, గంటకొకసారి సిబ్బందికి కమాండ్ కంట్రోల్ నుంచి సూచనలు ఇచ్చి అలెర్ట్ చేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలపై ఎక్కువ దృష్టి పెట్టాలని, బ్లైండ్ స్పాట్స్, హాట్ స్పాట్స్ లకు సంబంధించి రికార్డు మెయింటెన్ చేయాలని సీఎం ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సజావుగా నిమజ్జనం జరిగేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ కు సూచించారు.

# ఢిల్లీ కా రాజా..?

- ఐదుగురిలో ఒకరు కొత్త ముఖ్యమంత్రి
- ఆప్ మాస్టర్ గేమ్‌తో ఉత్కంఠ..
- ఫిబ్రవరి.. లేదా నవంబర్ లో ఎన్నికలు..?
- ముందస్తుగా ప్రతిపక్షాలకు కేజ్రీ సవాల్..



**జనపదం, ఢిల్లీ:** కేజ్రీవాల్ రాజీనామా నిర్ణయం నేపథ్యంలో ఆప్ నేతలు కొత్త ముఖ్యమంత్రి ఎంపికపై కసరత్తు చేస్తున్నారు. అతిశి, రాఘవ్ చద్దా, సంజయ్‌సింగ్, కైలాశ్ గెహ్లాట్, సౌరభ్ భరద్వాజ్‌లలో ఒకరిని సీఎం చేసే అవకాశాలు ఉన్నాయన్న చర్చ నడుస్తున్నది. బెయిల్‌పై విడుదలైనా ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించలేని షరతుల నేపథ్యంలో ఆ పదవికి రాజీనామా చేయనున్నట్టు కేజ్రీవాల్ సంచలన ప్రకటన చేసిన విషయం తెలిసిందే. దీంతో ఆయన స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారన్న విషయంలో పెద్ద ఎత్తున చర్చలు నడుస్తున్నాయి. ఉన్న వారిలో అత్యంత జనాదరణ ఉన్నవారిలో ఒకరిని ముఖ్యమంత్రిగా ఎంపిక చేయనున్నారు. కొత్త ముఖ్యమంత్రి ప్రజాదరణ పొందిన వ్యక్తిగానే కాకుండా.. పాలనను సమర్థంగా ముందుకు తీసుకుపోయే నేతగా ఉండాలని ఆప్ శ్రేణులు ఆశిస్తున్నాయి. వాస్తవానికి కేజ్రీవాల్ తర్వాత పార్టీలో అంతటి గట్టి నాయకుడు మనీశ్ సిసోడియా. కొత్త ముఖ్యమంత్రి విషయంలో ఆయనతో కేజ్రీవాల్ చర్చలు జరుపుతున్నారు. ఢిల్లీ అసెంబ్లీకి వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నది. అయితే.. నవంబర్‌లోనే మహారాష్ట్ర తోపాటు ఎన్నికలు నిర్వహించాలని కేజ్రీవాల్ డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. మనీశ్ సిసోడియా సైతం తాను రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలిచిన తర్వాతే ప్రభుత్వంలో ఉంటానని ప్రకటించారు. దీంతో మిగిలిన ముఖ్య నాయకుల నుంచే సీఎం ఎంపిక ఉంటుందని తేలిపోయింది. కొత్త ముఖ్యమంత్రి పదవీకాలం కొంత సమయమే ఉన్నప్పటికీ.. సమర్థ నాయకుడిని ఎంపిక చేసేందుకు ఆప్ నాయకత్వం కసరత్తు చేస్తున్నది. మొత్తంగా అతిశి, సౌరభ్ భరద్వాజ్, రాఘవ్ చద్దా, కైలాశ్ గెహ్లాట్, సంజయ్ సింగ్ బరిలో ఉండనున్నారు.

## జమిలి ఎన్నికలపై దృష్టి..

**జనపదం, న్యూఢిల్లీ :** భారతీయ జనతా పార్టీ ఎన్నికల హామీలో ఒకటైన 'వన్ నేషన్– వన్ ఎలక్షన్' దిశగా మోడీ సర్కారు చర్యలు చేపడుతోంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో సరిప డా మెజారిటీ సాధించడంలో కాస్త వెనుక పడిన బీజేపీ దాంతో సంబంధం లేకుండా.. 2014 నాటి ఎన్నికల హామీల్లో ఒకటైన ఒకే దేశం..ఒకే ఎన్నికలను హామీని ప్రస్తుతం అమలు చేసేందుకు సిద్ధమైంది. ఇప్పటికే ఆయోధ్య రామమందిరం నిర్మాణం సహా ఆర్టికల్ 370 రద్దు వంటి అనేక హామీలను మోడీ సర్కారు సమర్థంగా అమలు చేసి చూపించింది. ఈ సారి వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై దృష్టి పెట్టింది. ఈ మే రకు మాజీ ప్రెసిడెంట్ రామ్‌కోవింద్ అధ్యక్షతన ఏర్పాటైన కమిటీ ఇచ్చిన నివేదికను నిశితం గా పరిశీలిస్తోంది. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న విధానంలో ఎన్నికలకు భారీగా ఖర్చు కావడం సహా ఆ సమయంలో ప్రజోపయోగ పథకాల అమలులో ఇబ్బందులు ఎదురవుతున్నట్లు కోవింద్ క మిటీ స్పష్టం చేసింది. స్వాతంత్ర్య దినో త్సవం సందర్భంగా మోడీ ప్రసం గంలో కూడా దీనిని ప్రస్తావించారు. పదే పదే ఎన్నికలు జరుగుతుండడం వల్ల దేశ ప్రగతికి ఆటంకాలు ఏర్పడుతున్నాయని చెప్పారు. 'ఒక దేశం–ఒకేసారి ఎన్నిక'కు దేశం ముందుకు రావాలని మోడీ కోరారు

# భయమెందుకు..?

**జనపదం, కరీంనగర్ :** ''తెలంగాణ ప్రజా పాలన దేని కోసం? ఎవరికి భయపడి 'తెలంగాణ విమోచన దినోత్సవం' పేరుతో అధికారికంగా ఎందుకు ఉత్సవాలు నిర్వహించడం లేదు? పేరు మార్చి తెలంగాణ చరిత్రనే కనుమరుగు చేస్తున్నరు. నిజాంపై పోరాడి ప్రాణాలర్పించిన వారి త్యాగాలను అవమానిస్తున్నరు. అందుకే 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి హాజరు కావడం లేదు. కాంగ్రెస్ కు చేతనైతే 'తెలంగాణ విమోచన దినోత్సవం' పేరుతో ఉత్సవాలు నిర్వహిస్తే తప్పకుండా నేనే హాజరవుతా. వారికి చేతకాకుంటే కేంద్రం పరేడ్ గ్రౌండ్ లో అధికారికంగా నిర్వహిస్తున్న 'తెలంగాణ విమోచన దినోత్సవానికి' హాజరు కావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా.''అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. సోమవారం ఆయన కరీంనగర్ లో మీడియాతో మాట్లాడారు. గణేష్ నవరాత్రోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. హుస్సేన్ సాగర్ లో నిమజ్జనంపై రాష్ట్ర ప్రభుత్వం భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీతో చర్చించి అందరిక అనుకూలమైన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నానన్నారు. హిందువుల పండుగలపై వివక్ష చూపుతున్నారనే భావనను తొలగించుకునేలా ప్రభుత్వం వ్యవహరించాలన్నా. భగవన్ విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మలందరికీ శుభాకాంక్షలు చెబుతున్నానని, కరీంనగర్ లోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాన్ని దర్శించుకుని వారు నిర్వహిస్తున్న ధార్మిక కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. సెప్టెంబర్ 17న నరేంద్రమోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలను చేపట్టాని కోరారు.



- విమోచనం జరపండి తప్పకుండా వస్తా..
- చేతకాకపోతే 'విమోచనోత్సవాలకు సీఎం రావాలి
- బీజేపీ అధికారంలోకి వస్తే సర్దార్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం
- గ్యారంటీలపై డైవర్ట్ చేసేందుకు విగ్రహం ఏర్పాటు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- మోదీ బర్త్ డే కు సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు..

**యోధుల త్యాగాలను స్మరించుకోవాలి..**

తెలంగాణ విమోచన దినోత్సవం తెలంగాణ ప్రజలకు పండుగ రోజుని, నిజాం నిరంకుశ పాలనపై పోరాడిన సమర యోధుల త్యాగాలను స్మరించుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. నాడు రజాకార్లు మహిళలను నగ్నంగా బట్టలిప్పించి బతుకమ్మ ఆడించిన దురాగతాలు, బైరాన్ పల్లి, పరకాల, గుండ్రాంపల్లి ఘటనలను మర్చిపోలేమన్నారు. సర్దార్ పటేల్ 'ఆపరేషన్ పోలో' పేరుతో చేసిన సాహసంవల్లే నేడు నిజాం పాలన నుండి తెలంగాణకు విముక్తి కలిగిందని బండి అన్నారు.

**కాంగ్రెస్, బీఆర్ఎస్ వి ఊసరవెల్లి రాజకీయాలు**

సెప్టెంబర్ 17 మహత్తర ఘటనపై ఉత్సవాలు నిర్వహించుకునేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ఊసరవెల్లి రాజకీయాలు చేస్తోందని బండి ఆగ్రహం వ్యక్తం చేశారు. రజాకార్ల దళం సృష్టించిన పార్టీయే ఎంఐఎం. ఆ పార్టీకి భయపడి, ఒక వర్గం ఓట్ల కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తెలంగాణ విమోచన దినోత్సవం జరపకుండా ప్రజలను వంచిస్తున్నయన్నారు.. నాటి యోధుల త్యాగాలను మర్చిపోయారని, ఓట్ల కోసం రజాకార్ల పార్టీని సంకనేసుకుని తిరుగుతుండం సిగ్గు చేటన్నారు. రజకార్ పార్టీ వారసుడు ఒవైసీ ప్రభుత్వ భూములను కబ్జా చేసి పేదలను దోచుకుంటున్నాడని, అలాంటి ఒవైసీని సిగ్గు లేకుండా పేదల పక్షపాతి అని పొగడం సిగ్గు చేటని, ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే కూల్చకుండా ఒవైసీకి వంతపాడుతున్నారని ఆరోపించారు.

**సర్దార్ పటేల్ మాకు వీరుడే...**

పటేల్ వారుసలం మేమే. తెలంగాణకు విముక్తి కల్పించిన సర్దార్ వల్లభాయి పటేల్ ముమ్మాటికీ బీజేపీకి వీరుదేనని మంత్రి స్పష్టం చేవారు. . ఆ పటేల్ వారసులమని చెప్పుకునేందుకు మేం గర్వపడుతున్నామని, రాష్ట్రంలో బీజేపీ అధికారంలోక వస్తే హైదరాబాద్ లో సర్దార్ వల్లభాయి పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు అయితే సచివాలయం వద్ద రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు కాంగ్రెస్ రాజకీయ డ్రామాలకు నిదర్శనమన్నారు. దమ్ముంటే 6 గ్యారంటీల్లో ఎన్ని అమలయ్యాయి? ఎంత మంది లబ్ది పొందారు.? ఎన్ని నిధులు ఖర్చు చేశారనే అంశంపై దమ్ముంటే శ్వేత పత్రం విడుదల చేయాలని, చేతనైతే 6 గ్యారంటీలపై ప్రజల్లో చర్చ పెట్టాలే తప్ప విగ్రహాల లొల్లి సిగ్గు చేటన్నారు. 6 గ్యారంటీలపై మేం నిలదీస్తుంటే...కాంగ్రెస్, బీఆర్ఎస్ విగ్రహాల పేరుతో లొల్లి చేస్తూ మీడియాకు ఎక్కుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. వాళ్లెన్ని కుట్రలు చేసినా ప్రజల గుండెల్లో ఉన్నది బీజేపీనే. ప్రజల కోసం పోరాడే పార్టీ బీజేపీయేనని కేంద్ర మంత్రి సంజయ్ స్పష్టం చేశారు. సమావేశంలో ఆయన వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నగరం కాషాయమయం..


## గణేశ్ శోభాయాత్ర.. నిమజ్జనానికి సర్వం సిద్ధం

- హుస్సేన్ సాగర్ చుట్టూ 131 క్రేన్ లు
- 25 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు
- నిమజ్జనం సందర్భంగా నేడు, రేపు ట్రాఫిక్ మళ్లింపు
- వాహనాల రూట్ ఛేంజ్
- సహరించాలని ప్రజలకు సీపీ విజ్ఞప్తి

**జనపదం, హైదరాబాద్ సిటీ :** గణపతి బొప్ప మోరియా నామస్మరణంతో భాగ్య నగరం పులకించిపోతున్నది.హైదరాబాద్‌లో గణేశ్ శోభయాత్ర కన్నుల విందుగా జరుగుతున్నది. నగరం నాలుగు మూలల నుంచి గణనాథులు ట్యాంక్ బండ్ పైకి తరలి వస్తున్నారు. దాంతో సోమవారం ఉదయం హుస్సేన్ సాగర్ చుట్టు పక్కల భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. భక్తులతో ఆ ప్రాంతం కిక్కిరిసి పోయింది. నేడు ఖైరతాబాద్ 'మహా' గణపతి నిమజ్జనం నేపథ్యంలో సోమవారం సాయంత్రం ప్రత్యక పూజలు నిర్వహించిన ఉత్సవ కమిటీ నేడు ఉదయం ఆరు గంటల ప్రాంతంలో మహాగణపతి శోభయాత్రను ప్రారంభించారు. అయితే ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జనాన్ని దృష్టిలో పెట్టుకుని నగరంలోని ఆ ఉత్సవ కమిటీలు ఈ నెల 15 నుంచే విగ్రహాలు ట్యాంక్‌బంక్‌లో నిమజ్జనం చేయడం మొదలుపెట్టాయి. దీంతో ట్యాంక్ బండ్ పైకి వచ్చిన వాహనాల్లో చాలా వరకు భారీగా ఉండడంతో..దారి పొడవునా గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. నేడు ఖైరతాబాద్ మహా గణపతి తో పాటు ఇతర భారీ విగ్రహాల నిమ జ్జనం జరగనున్న నేపథ్యంలో జీహెచ్ ఎంసీ అధికారులు ఏర్పాట్లన్నీ పూర్తి చేశారు. నేడు మధ్యాహ్నం ఒంటి గంట లోపు ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జనం పూర్తయ్యేలా ఏర్పాట్లు చేశారు. రేపు సా యంత్రం వరకు నగరంలోని అన్ని విగ్రహాల నిమజ్జనం పూర్తి కావొచ్చని అ ధికారులు అంచనా వేస్తున్నారు. ఇదీలావుంటే.. పోలీస్ శాఖ గణేశ్ శోభాయాత్ర భద్రత కోసం మధ్యాహ్నం ఒటి గంటలో పు నిమజ్జనం చేయనున్నారు. ఎల్లుండి సాయంత్రం వరకు నగరంలోని అన్ని విగ్రహాల నిమజ్జనం పూర్తి కావొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు 25 వేల మంది సిబ్బందిని కేటాయించింది. మరోవైపు.. జంట నగరాల్లో గణేష నిమజ్జనానికి ఇబ్బందులు లేకుండా జీహెచ్‌ఎంసీ చక్కటి ఏర్పాట్లు చేసింది. 22 ప్రాంతాల్లో భారీ పోర్టబుల్ వాటర్ ట్యాంకులు, 23 ప్రాంతాల్లో కొలనులు, 27 ప్రదేశాల్లో బేబీ పాండ్స్ ఏర్పాటు చేసింది.

**నేడు, రేపు ట్రాఫిక్ ఆంక్షలు..!**

గణేశ్ శోభయాత్ర.. నిమజ్జనంను దృష్టిలో పెట్టుకున్న నగర పోలీసులు నేడు, రేపు హైదరాబాద్ లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లోని పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున గణేష్ విగ్రహాలు హుస్సేన్ సాగర్ వైపు రానుండటంతో నగర వ్యాప్తంగా ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయనున్నారు. ఈ మేరకు ప్రధాన మార్గాల్లో విగ్రహాల ఊరేగింపులు వెళ్లేందుకు వీలుగా సాధారణ ట్రాఫిక్ పై ఆంక్షలు విధించారు. శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకొని ఈ రెండ్రోజుల్లో నగర వ్యాప్తంగా ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు తెలిపిన నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్.. ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి సహకరించాలని ప్రజలు, భక్తులను కోరారు. ఈ సందర్భంగా పోలీసు శాఖ ట్రాఫిక్ మళ్లింపు వివరాలను వెల్లడించింది. బాలాపూర్ నుంచి గుర్రం చెరువు ట్యాంక్‌పై కట్టమైసమ్మ ఆలయం దగ్గర గణేష్ విగ్రహ ఊరేగింపు హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి ప్రవేశిస్తుందని సీపీ ఆనంద్ తెలిపారు. ఈ క్రమంలో కేశవగిరి, చాంద్రాయణగుట్ట ఫ్లైఓవర్ (లెఫ్ట్ టర్నింగ్), ఎంబీఎన్ఆర్ ఎక్స్ రోడ్, ఫలక్‌నుమా రైల్వే ఓవర్ బ్రిడ్జ్, ఆలియాబాద్, చార్మినార్, మదీనా, అఫ్జల్‌గంజ్, మొహంజాయి మార్కెట్, అబిడ్స్ ఎక్స్ రోడ్, బషీర్‌బాగ్, లిబర్టీ జంక్షన్, ఎన్టీఆర్ మార్గ్, పీవీఎన్ఆర్ మార్గ్‌లో అంబేద్కర్ విగ్రహం వైపు వెళ్లాలని ట్రాఫిక్ పోలీసులు చించారు. అలాగే, సికింద్రాబాద్ నుంచి వచ్చే వినాయక విగ్రహ ఊరేగింపులు సంగీత్ థియేటర్, ప్యాట్నీ, ప్యారడైజ్ జంక్షన్, ఎంజీ రోడ్డు, కర్బలా మైదాన్, ట్యాంక్‌బండ్ మీదుగా నెక్లెస్ రోడ్డుకు వెళ్లనున్నాయి. ఇక, చిలకలగూడ కూడలి నుంచి వచ్చే విగ్రహాలు గాంధీ ఆసుపత్రి, ఆర్టీసీ క్రాస్ రోడ్, నారాయణగూడ ఫ్లైఓవర్, వై.జంక్షన్, హిమాయత్‌నగర్ నుంచి లిబర్టీ వైపు వెళ్తాయని పోలీసులు సూచించారు. దీంతో పాటు ఉప్పల్ నుంచి వచ్చే గణేష్ ఊరేగింపులు రామంతాపూర్, శ్రీ రమణ జంక్షన్, ఛే నంబరు, తిలక్‌నగర్, ఓయూ ఎన్‌సీసీ గేట్, విద్యానగర్ జంక్షన్, ఫీవర్ ఆస్పత్రి, బర్కత్‌పుర జంక్షన్ మీదుగా వెళ్లాలి.. ఆ ఊరేగింపులు నారాయణగూడ వైఎంసీఏ కూడలికి చేరుకొని, ఆర్టీసీ క్రాస్ రోడ్డు నుంచే వచ్చే ఊరేగింపుతో కలవనుంది. దాంతో పాటు, దిల్‌సుఖ్‌నగర్ నుంచి వచ్చే గణేష్ విగ్రహాలు ఐఎస్ సదన్, సైదాబాద్, చంచల్‌గూడ ఉంచి వచ్చే ఊరేగింపుతో నల్గొండ ఎక్స్ రోడ్డులో కలవనుంది అని హైదరాబాద్ నగర పోలీసులు తెలిపారు. ఇక, తార్నాక వైపు వచ్చే విగ్రహాలు ఉస్మానియా విశ్వవిద్యాలయం దూర విద్యాకేంద్రం రోడ్డు, అడిక్‌మెట్ వైపు వెళ్లి విద్యానగర్ మీదుగా ఫీవర్ ఆసుపత్రి వద్దకు చేరుకోనున్నాయి. అలాగే, టోలిచౌకి, రేతిబౌలి, మెహిదీపట్నం వైపు నుంచి వచ్చే గణేష్ విగ్రహాలు మాసబ్‌ట్యాంక్, అయోధ్య జంక్షన్, నిరంకారి భవన్, ద్వారకా హోటల్ జంక్షన్, ఇక్బాల్ మినార్ మీదుగా ఎన్టీఆర్ మార్గ్‌కు వెళ్లనున్నాయి. ఇక, ఎర్రగడ్డ నుంచి వచ్చే విగ్రహాలు ఎస్ఆర్ నగర్, అమీర్‌పేట్, పంజాగుట్ట, ఖైరతాబాద్ మీదుగా మోహిదీపట్నం నుంచి వచ్చే ఊరేగింపు నిరంకారి భవన్ వద్ద చేరి, ఎన్టీఆర్ మార్గ్ వరకు వెళ్లనున్నాయి.



# వరద సాయం..

**సీఎంఆర్ఎఫ్ కు భారీ గా విరాళాలు..**
**అందజేసిన సినీ, రాజకీయ ప్రముఖులు..**

**జనపదం, సినీ డెస్క్:** వరద బాధితుల సహాయార్థం పలువురు ప్రముఖులు ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు అందించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రిని కలిసిన మాజీ మంత్రి గల్లా అరుణకు మారి అమర రాజా గ్రూప్ తరపున కోటి రూపాయల విరాళం చెక్కును అందజేశారు. అలాగే మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి రూ.25 లక్షల విరాళం ఇచ్చారు. గరుడపల్లి ఇన్ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ డైరెక్టర్ సంజయ్ గరుడపల్లి రూ.25 లక్షలు అందజేశారు.

**మెగాస్టార్, మెగా పవర్ స్టార్..**

వరద బాధితుల సహాయార్థం అగ్రనటుడు, కేంద్ర మాజీ మంత్రి, మెగాస్టార్ చిరంజీవి ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50 లక్షల విరాళం అందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిసిన చిరంజీవి ఈ మేరకు చెక్కును అందజేశారు. అలాగే తన కుమారుడు రామ్ చరణ్ తరపున మరో రూ.50 లక్షల చెక్కును కూడా సీఎంఆర్ఎఫ్ కు చిరంజీవే అందజేశారు. సహాయ కార్యక్రమాల్లో ప్రభుత్వానికి అండగా నిలిచి ఔదార్యం చాటుకున్న చిరంజీవి కుటుంబానికి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే యువ నటులు విశ్వక్ సేన్, సాయి ధరమ్ తేజ్ తల 10 లక్షల రూపాయల విరాళం అందించగా, సీనియర్ నటుడు అలీ 3 లక్షల రూపాయల విరాళం చెక్కును అందజేశారు. సహాయ కార్యక్రమాల్లో ప్రభుత్వానికి అండగా నిలిచి ఔదార్యం చాటుకున్న అందరికీ ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంలో సీఎం వెంట మంత్రి సీతక్క, ఎంపీ కడియం కావ్య, ఇతర నేతలు ఉన్నారు.





# ట్రంప్ పై అటాక్..

- **అమెరికా మాజీ అధ్యక్షుడిపై మరో మారు హత్యాయత్నం..**
- **గోల్ఫ్ కోర్టులో దాడికి యత్నించిన 58 ఏళ్ల రౌత్..**
- **నిందితుడి నుంచి ఏకే 47 స్వాధీనం..**
- **గతంలోనే ట్రంప్ పై అక్కసు వెళ్లగక్కిన రౌత్..**

**జనపదం, ఫ్లోరిడా :** అమెరికాలోని ఫ్లోరిడాలో ఉన్న గోల్ఫ్ కోర్టులో.. మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం జరిగింది. గోల్ఫ్ కోర్టులో ఉన్న పొదల నుంచి ఓ వ్యక్తి ట్రంప్ ను షూట్ చేసేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనలో ర్యాన్ వెస్లే రౌత్ అనే 58 ఏళ్ల వ్యక్తిని అరెస్టు చేశారు. అతను డోనాల్డ్ ట్రంప్‌ను తీవ్రంగా విమర్శించారు. స్వంతంగా పబ్లిష్ చేసుకున్న బుక్‌లో.. ట్రంప్‌ను అతను తిట్టిపోశాడు. ట్రంప్ ఓ ఈడియట్, బఫూన్, ఫూల్ అంటూ పేర్కొన్నారు. నిందితుడు ర్యాన్ వెస్లీ.. రష్యాతో జరుగుతున్న యుద్ధంలో ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలిచాడు. 2018లో ఇరాన్‌తో జరిగిన అణు ఒప్పందం నుంచి విత్‌డ్రా చేసుకోవడం ట్రంప్ చేసిన పెద్ద నేరమని రౌత్ తన బుక్‌లో ఆరోపించారు. దీని వల్లే రష్యాకు టెహ్రాన్ దగ్గరైనట్లు తేల్చారు. డ్రోన్ల సరఫరాతో ఉక్రెయిన్ చాలా నష్టపోయినట్లు ర్యాన్ పేర్కొన్నారు. ఆఫ్ఘనిస్తాన్‌లో ఉన్న రాజకీయ పరిస్థితిపై కూడా రౌత్ ఓపీనియన్ ఇచ్చారు. ఆఫ్ఘన్ రెఫ్యూజీలు.. ఉక్రెయిన్ ఓసం ఫైట్ చేయాలన్నారు. తైవాన్, నార్త్ కొరియా, వెనిజులా గురించి కూడా పుస్తకంలో రాశారు. అధ్యక్షుడు నికోలస్ మాద్యురో నియంతృత్వ పాలన, జనవరి ఆరో తేదీన యూఎస్ క్యాపిటల్ హిల్‌పై జరిగిన దాడి ఒక్కటే అన్నట్లు నిందితుడు ర్యాన్ తన బుక్‌లో పేర్కొన్నారు. గోల్ఫ్ కోర్టులో ట్రంప్‌కు 500 గజాల దూరంలో ఉన్న ర్యాన్ నుంచి ఏకే-47 లాంటి రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇతనికి హవాయిలో చిన్నవ్యాపారం ఉన్నది.

# సూపర్ ఆఫర్..

**నాలుకకు నజరానా..**

- **రాహుల్ నాలుక కోసిన వారికి శివసేన ఎమ్మెల్యే భారీ అవకాశం..**
- **రూ.11 లక్షలు ఇస్తానని ప్రకటించిన సంజయ్ గైక్వాడ్**



**జనపదం, ముంబై :** మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే వర్గానికి చెందిన శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నాలుక కోసిన వారికి రూ.11 లక్షలు ఇస్తానని అన్నారు. ఈ నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలపై రాజకీయ దుమారం చెలరేగింది. రిజర్వేషన్ వ్యవస్థను రద్దు చేయాలంటూ రాహుల్ గాంధీ అమెరికాలో చేసిన వ్యాఖ్యలపై శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ సోమవారం స్పందించారు. 'ఇటీవల అమెరికా పర్యటనలో రిజర్వేషన్‌లను అంతం చేయడం గురించి రాహుల్ గాంధీ మాట్లాడారు. రిజర్వేషన్‌లను అంతర్లీనంగా వ్యతిరేకించే ఆయన మనస్తత్వాన్ని ఇది చూపుతున్నది. రాహుల్ గాంధీ నాలుకను కోసే ఎవరికైనా నేను 11 లక్షల రివార్డ్ ఇస్తా' అని మీడియాతో అన్నారు. రాహుల్ గాంధీ తన వ్యాఖ్యలతో ప్రజలకు అతి పెద్ద ద్రోహం చేశారని శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ ఆరోపించారు. మరాఠాలు, ధన్‌గర్లు, ఓబీసీలు వంటి వర్గాలు రిజర్వేషన్ల కోసం పోరాడుతున్నాయని అన్నారు. అయితే అంతకంటే ముందే రిజర్వేషన్ ప్రయోజనాలను అంతం చేయడం గురించి రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. 'రాహుల్ గాంధీ రాజ్యాంగ పుస్తకాన్ని చూపించేవారు. రాజ్యాంగాన్ని బీజేపీ మారుస్తుందని బూటకపు కథనాన్ని ప్రచారం చేసేవారు. అయితే దేశాన్ని 400 సంవత్సరాలు వెనక్కి తీసుకువెళ్లాలని కాంగ్రెస్ యోచిస్తున్నది' అని మండిపడ్డారు. మరోవైపు ఆయన వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి.

# లడ్డూ కావాలా.. లంబోదరా..!

**(మొదటి పేజీ తరువాయి)** చూస్తుంటే ఏమనిపించిందయ్యా..? పరమశివుడిని, పార్వతీ దేవిని కూడా తీసుకొచ్చి చూపిస్తే బాగుండనిపించిం దా..? లేదంటే వాళ్లను వదిలి ఈ తొమ్మిది రోజులు ఎందుకొచ్చానురా... అనిపించిందా..? మరి మేం మనుషులం కాదా..? ఏమైనాచేస్తాం అంతే.

ఇక నీ లడ్డూ వేలం చూస్తే కళ్లు బైర్లు కమ్మింటాయి కదా లంబోదరా..? మరేమనుకున్నాం. సంపాదన పెరిగింది. భూముల విలువలకు రెక్కలొచ్చాయి. చెమట చుక్క తెలియకుండా గల్లపెట్టెలు నిండుతున్నాయి. కూర్చున్న చోటే వాడిని ముంచడమా.., వీడిది లాగడమా.. అనే తెలివి తేటలు సంపాదించి సులభ మార్గాల్లో లక్ష్మీ దేవిని బంధిస్తున్నాం కదయ్యా..? అంతటి తెలివి సంపాదించిన మాకు నీ లడ్డూల్లో చూపుకునే అవకాశం వస్తే ఎందుకు మిస్ చేసుకుంటాం చెప్పు. అందరూ చూస్తుంటే, అయిన వాళ్లు పళ్లికిలిస్తుంటే.., నేనేదో దేశ సేవలోనో, ప్రజాకార్యంలోనో తరలించిన వాడి వలే వేలంలో పాల్గొని లక్షలకు లక్షలు పోసి కొన్న లడ్డూను అందుకున్న వేళా నిజంగా నువ్వుకూడా కళ్లు మూసుకునే ఉండి ఉంటావ్.. లేదంటే ఆ వేలం వెర్రి పాటతో నీ కళ్లు బైర్లు కమ్ముకునే ఉండి ఉంటాయ్.

ఇంకో మాట ఏకదంతా.. నేను ఇలా లడ్డూల కోసం, భక్తి ముసుగులో నా పైశాచికం కోసం ఎంతైనా ఖర్చు చేస్తానుగానీ, ప్రాణాపాయమో., మరేదైనా ఇతర అత్యవసరమో ఉంటే ఒక్కటంటే ఒక్క రూపాయి కూడా విదుల్చ తెలుసా..? మరదే నా ప్రత్యేకతా..? మచ్చుకు కొన్ని నీ లడ్డూల విలువ చెప్పానా.. అయితే విను.. నీ భారీ ఖాయం ఖైరతాబాద్ లో ఏకంగా కోటి రూపాయల విరాళం వచ్చిందంటే నమ్మవుపో.., ఇక ఇన్నాళ్లు బాలాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోనే ఉండే లక్షల్లో లడ్డూ కొనే సంప్రదాయం ఈ సారి మైహోం అపార్ట్ మెంట్స్ కూడా తీసుకొచ్చాను తెలుసా.. నీ లడ్డూ ఏకంగా రూ.29 లక్షలు వెచ్చించి తీసుకున్నానంటే నా స్థాయేంటో అర్థం చేసుకో. సరే తొమ్మిది రోజులు నాకు పసందు., మీకు కాలక్షేపం.. సరే ఇక వెళ్లిరావయ్యా... మా బొజ్జ గణపయ్యా...

## CINEMA NEWS సినిమా పదం

## జానీ మాస్టర్ లైంగిక వేధింపుల కేసు..




మలయాళ సినీ రంగంలో పలువురు నటీమణులు లైంగిక ఆరోపణలు చేస్తూ సంచలన విషయాలను బయట పెట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఇప్పుడు తెలుగు సినీ రంగంలో కూడా లైంగిక ఆరోపణలు మొదలయ్యాయి. ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ ఈ వివాదంలో చిక్కుకున్నారు. జానీ మాస్టర్ కొంతకాలంగా తన మీద లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లు మరో మహిళా కొరియోగ్రాఫర్ పోలీసులకు ఫిర్యాదు చేయడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. మహిళా కొరియోగ్రాఫర్ ఫిర్యాదు తీసుకున్న రాయదుర్గం పోలీసులు జానీ మాస్టర్ పై కేసు నమోదు చేశారు. చెన్నై, ముంబై, హైదరాబాద్‌తో సహా వివిధ నగరాల్లో అవుట్ డోర్ షూటింగ్స్ చేస్తున్నప్పుడు, అలాగే నార్సింగిలోని తన నివాసంలో కూడా జానీ మాస్టర్ తనపై అనేకసార్లు లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని సదరు మహిళా కొరియోగ్రాఫర్ తన ఫిర్యాదులో రాసుకొచ్చారు. దీంతో, జానీ మాస్టర్ పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలియజేశారు.



## ధూమ్-4లో విలన్‌గా సూర్య

కోలీవుడ్ స్టార్ నటుడు సూర్య బాలీవుడ్ ఎంట్రీకి రంగం సిద్ధమైనట్లు తెలుస్తుంది. అయితే హీరోగా కాకుండా విలన్‌గా బాలీవుడ్‌లో అరంగేట్రం చేయబోతున్నాడు. బాలీవుడ్ బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ ధూమ్ సినిమాల గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఇప్పటివరకు ఈ ఫ్రాంచైజీ నుంచి మూడు సినిమాలు రాగా మూడు సినిమాలు బ్లాక్ బస్టర్ అందుకున్నాయి. ఇక ఈ సినిమాలల్లో హీరోల కంటే విలన్‌లకు ఎక్కువ ఇంపార్టెన్స్ ఉంటుదన్న విషయం తెలిసిందే. ఫస్ట్ పార్ట్‌లో జాన్ అబ్రహం విలన్‌గా నటించగా.. ధూమ్ 2లో హృతిక్ రోషన్ విలన్‌గా నటించి మెప్పించాడు. ఒక థర్డ్ పార్ట్‌లో అయితే బాలీవుడ్ మిస్టర్ ఫర్‌ఫెక్ట్ ఆమీర్ ఖాన్ నటించి రూ.500 కోట్లకు వసూళ్లను సాధించాడు. తాజాగా ఈ సినిమా పార్ట్ 4 రాబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ పార్ట్‌లో విలన్‌గా సూర్య నటించబోతున్నట్లు బాలీవుడ్ మీడియాలో న్యూస్ చక్కర్లు కొడుతోంది. యష్‌రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌లో రాబోతున్న ఈ సినిమాకు కూడా ఫస్ట్ మూడు పార్ట్‌లకు కథను అందించిన ఆదిత్య చోప్రానే 'ధూమ్ 4'కు కూడా కథను అందించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



## చర్రీ స్పోర్ట్స్ లుక్..

టాలీవుడ్ స్టార్ హీరో రాంచరణ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడు. ప్రస్తుతం ఆర్‌సీ 15గా వస్తున్న గేమ్ ఛేంజర్‌తోపాటు ఉప్పెన ఫేం బుచ్చిబాబు సాన దర్శకత్వంలో నటిస్తున్న RC16 సినిమాలున్నాయి. ఇప్పటికే గేమ్ ఛేంజర్ ఫినిషింగ్ టచ్‌లో ఉండగా.. ఈ సినిమా విడుదల కాకముందే చాలా రోజులకు ఆర్‌సీ 16 అప్‌డేట్‌ను ఓ స్టిల్ రూపంలో అందరితో పంచుకున్నాడు రాంచరణ్. బ్లాక్ టీ షర్ట్ అండ్ షార్ట్‌లో యెల్లో గ్రీన్ షూ వేసుకున్న చరణ్ ఫిట్‌నెస్ కోచ్ శివోహం వైపు వస్తున్న స్టిల్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు. బీస్ట్ మోడ్ ఆన్.. ఆర్‌సీ 16 లోడింగ్ అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. మొత్తానికి రాంచరణ్ ఈ సినిమా కోసం ప్రిపేర్ అవుతున్నానని చెప్పకనే చెబుతున్నాడు. రాంచరణ్ తాజా స్టిల్‌తో అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఆర్‌సీ 16 మూవీ హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా లాంఛ్ కాగా.. ఇప్పటికే ఈ ఫొటోలు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో ఉండబోతున్న ఆర్‌సీ 16లో రాంచరణ్ కథానుగుణంగా ఉత్తరాంధ్ర మాండలికంలో మాట్లాడనున్నాడట. ఈ చిత్రాన్ని సుకుమార్ రైటింగ్స్-మైత్రీ మూవీ మేకర్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి.

## ఎంఎస్ సుబ్బలక్ష్మిగా.. విద్యాబాలన్



ప్రముఖ లెజెండరీ క్లాసికల్ సింగర్ ఎంఎస్ సుబ్బలక్ష్మి బయోపిక్‌లో బాలీవుడ్ హీరోయిన్ విద్యా బాలన్ నటిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే దివంగత నటి సిల్క్ స్మితా బయోపిక్ డర్టీ పిక్చర్ సినిమాలో నటించి బ్లాక్ బస్టర్ అందుకున్న విద్యాబాలన్ మళ్లీ మరో బయోపిక్‌లో నటించబోతున్నట్లు తెలుస్తుంది. సోమవారం లెజెండరీ క్లాసికల్ సింగర్ ఎంఎస్ సుబ్బలక్ష్మి 108వ జయంతి. ఈ సందర్భంగా ఎంఎస్ సుబ్బలక్ష్మికి నివాళులర్పిస్తూ.. తనలాగే రెడీ అయ్యి విద్యాబాలన్ ఫొటోలు దిగింది. అచ్చం ఎంఎస్ సుబ్బలక్ష్మిలా ఉన్న విద్యా ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే ఈ ఫొటోలు చూసిన నెటిజన్లు విద్యాబాలన్ ఎంఎస్ సుబ్బలక్ష్మి బయోపిక్ ఏమైనా ప్లాన్ చేస్తుందా అని కామెంట్లు పెడుతున్నారు. నా చిన్నప్పటి నుంచి ఉదయం నిద్ర లేవగానే నేను వినే మొదటి గొంతు సుబ్బులక్ష్మి గారిది. ఆమె ఓ ఆధ్యాత్మిక శక్తి. ఆమెకు ఇలా నివాళులర్పించడం చాలా ఆనందంగా, గౌరవంగా ఉంది అంటూ విద్యాబాలన్ రాసుకోచ్చారు.



## గొర్రె పురాణం ట్రైలర్..

హీరో సుహాస్ నటిస్తున్న తాజా చిత్రం 'గొర్రె పురాణం'. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్స్ కూడా సినిమాపై అంచనాలను పెంచేశాయి. అయితే, ఈ సినిమా ఎలాంటి కథతో రాబోతుందా అనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. కాగా, ఈ ఆసక్తికి క్లారిటీ ఇచ్చేలా ఈ చిత్ర ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా రిలీజ్ చేశారు. ఓ గొర్రె చుట్టూ ఈ సినిమా కథ సాగుతుండగా.. రెండు మతాల మధ్య ఈ గొర్రె ఎలాంటి వివాదాలను రేపింది.. అసలు ఈ గొర్రె కథ ఏమిటి.. మధ్యలో సుహాస్ పాత్ర ఏమిటనేది ఈ సినిమా కథగా సాగనుంది. ఈ ట్రైలర్ కట్ ఆద్యంతం సినిమాపై ఆసక్తిని పెంచేలా ఉండటంతో ఈ సినిమాపై మంచి పాజిటివ్ వైబ్స్ క్రియేట్ అవుతున్నాయి. ఇక సుహాస్ ఎప్పటిలాగే ఈసారి మరో ఇంట్రెస్టింగ్ కాన్సెప్ట్‌తో రాబోతున్నాడని ఈ ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. ఈ సినిమాను బాబీ డైరెక్ట్ చేస్తుండగా విషిక ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది.




## రిలీజ్ కు సిద్ధంగా కలి..

యంగ్ హీరోలు ప్రిన్స్, నరేష్ అగస్త్య లీడ్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం "కలి". ఈ సినిమాను ప్రముఖ కథా రచయిత కె.రాఘవేంద్ర రెడ్డి సమర్పణలో "రుద్ర క్రియేషన్స్" సంస్థ నిర్మిస్తోంది. ఈ సినిమాకు శివ శేషు రచనతో పాటు దర్శకత్వం వహిస్తున్నారు. లీలా గౌతమ్ వర్మ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ కథతో తెరకెక్కిన ఈ సినిమాను అక్టోబర్ 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ చేసేందుకు మేకర్స్ సిద్ధమయ్యారు. కలి పాత్ర చుట్టూ అల్లుకున్న ఈ కొత్త కథాంశం ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందిస్తుందని మూవీ టీమ్ చెబుతున్నారు. ఈ సినిమాలోని విజువల్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని.. యాక్షన్ సీన్స్ వారిని అలరిస్తాయని మేకర్స్ చెబుతున్నారు.

Printed and Published Mallika. On behalf of Sri Krishna Vande Jagadgurum Publications, Published at Banjara Hills Road , Erramazill 6-3-562-14, Hyderabad - Telangana 500082.
Printing at Colour Graphics, 2-6-652/12, Amberpet Musarambagh Road ,Hyderabad, 500013 Telangana. Editor Sramik (Responsible for selection of News under the PRB act )
Reg no APTEL / 2012/46581, Phone Number 9849290606, Email ID : janapadham0606@gmail.com